ప్రజాశక్తి
శనివారం 15 ఏప్రిల్ 2023 8 పేజీలు



గుంటూరు



పల్నాడు



సత్తెనపల్లిలో అంబేద్కర్ విగ్రహం వద్ద విజయ్‌కుమార్ తదితరుల నివాళి



తాడేపల్లి ప్రకాశ్‌నగర్ సెంటర్‌లో బైక్ ర్యాలీలో పాశం రామారావు తదితరులు



గుంటూరు సభలో మాట్లాడుతున్న జంగాల అజయ్‌కుమార్

రాజ్యాంగాన్ని కూలదోసే కుట్రలో మతోన్మాద శక్తులు

సిపిఎం, సిపిఐ ఆధ్వర్యంలో గుంటూరు, పల్నాడు జిల్లాల్లో ప్రారంభమైన ప్రచార భేరీ

4,5 పేజీల్లో

వేసవి కార్యాచరణ ఏదీ?

- చలివేంద్రాలు, మజ్జిగ కేంద్రాలు లేవు
- షెల్టర్లు లేక అల్లాడుతున్న ప్రజలు
- చెరువులకు నీరు నింపకుండానే కాల్వల మూసివేత
- రబీ పంటలకు నీటి కొరతపై కొనసాగుతున్న నిరసనలు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

వేసవి తీవ్రత పెరుగుతున్నా ప్రభుత్వ పరంగా ప్రజలకు వివిధ రూపాల్లో సాయం అందించేందుకు తగిన కార్యచరణ కొరవడింది. గుంటూరు, పల్నాడు జిల్లాల అధికారులు ఇంత వరకు ఇందుకు సంబంధించిన ప్రణాళిక రూపకల్పన చేయలేదు. పట్టణ ప్రాంతాల్లో కనీసం చలివేంద్రాలు, మజ్జిగ పంపిణీ కేంద్రాలు ఇంత వరకు ఏర్పాటు చేయలేదు. జిల్లాలో తాగునీటి ఎద్దడి నివారణకు కూడా ఇంత వరకు తగిన ప్రణాళికలు విడుదల చేయలేదు. ఈ ప్రణాళికలన్నీ ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపే దశలోనే ఉన్నాయి. ప్రభుత్వం వీటిని పరిశీలించి నిధులు విడుదల చేసేలోగా వేసవి ముగిసి వర్షాలు పడే అవకాశాలున్నాయి.

ఇప్పటికే గుంటూరు, పల్నాడు జిల్లాల్లో తాగునీటి చెరువులను పూర్తిగా నింపకుండానే ఈనెల ఒకటో తేదీ నుంచి కుడికాలువకు నీటి సరఫరా నిలిపివేశారు. నీటి విడుదల కొనసాగిస్తే పంటలకు సాగు నీరు వినియోగించుకుంటారన్న కారణంగా



సాగర్ కుడికాలువ (ఫైల్)

అవసరానికి మించి నీటి వినియోగం జరిగిందనే నెపంతో సాగర్ కాల్వలకు నీటి విడుదల నిలిపివేశారు. దీంతో గ్రామాల్లో సాగు, తాగునీటి సమస్యలు కూడా పెరుగుతున్నాయి. నీటి విడుదల నిలిపివేసే ముందు వివిధ శాఖల అధికారులతో కలసి జిల్లా కలెక్టర్లు కనీసం సమీక్షా సమావేశం కూడా నిర్వహించలేదు. ఇరిగేషన్ డెవలప్‌మెంట్ బోర్డు సమావేశాలు ఏడాదికి ఒక్కసారి కూడా నిర్వహించడం లేదు. వ్యవసాయ సలహా కమిటీ సమావేశాలలో నీటి పారుదల రంగంపై చర్చకు ప్రాధాన్యత ఇవ్వడం లేదు. ఈ సమావేశాలు కూడా మొక్కుబడిగా నిర్వహిస్తున్నారన్న విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ఈ సమావేశాలకు ఎమ్మెల్యేలు, మంత్రులు హాజరు కావడం లేదు.

ప్రస్తుతం సాగర్ ఆయకట్టు పరిధిలో రబీ పంటలకు నీటి కొరత ఏర్పడింది. మిర్చి, మొక్కజొన్న, వరి పంటలకు నీటి సరఫరా లేక పైర్లు

2లో



అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న మంత్రి మేరుగ నాగార్జున, ఇతర ప్రజాప్రతినిధులు

గుంటూరులో బిఆర్ అంబేద్కర్ సర్కిల్

- ప్రారంభించిన మంత్రి మేరుగ నాగార్జున
- అంబేద్కర్ జయంతి సందర్భంగా ఘన నివాళులు

ప్రజాశక్తి - గుంటూరు జిల్లాప్రతినిధి



అంబేద్కర్ సర్కిల్‌ను ప్రారంభిస్తున్న దృశ్యం

బిఆర్ అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా శుక్రవారం స్థానిక లాడ్జి సెంటరు వద్ద ఉన్న ఆయన విగ్రహానికి మంత్రులు, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు పూలమాలలేసి నివాళులర్పించారు. అనంతరం నూతనంగా ఆధునీకీకరించిన ఐలాండ్‌ను సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగ నాగార్జున ప్రారంభించారు. అంబేద్కర్ సర్కిల్‌ను కూడా ఏర్పాటు చేస్తున్నట్టు ఈ సందర్భంగా ప్రకటించారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి, ఎమ్మెల్సీలు జంగా కృష్ణమూర్తి, లేళ్ల అప్పిరెడ్డి, చంద్రగిరి ఏసురత్నం, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ హెనీ క్రిస్టీనా, సంయుక్త కలెక్టర్ జి.రాజకుమారి, నగరపాలక సంస్థ కమిషనర్ కీర్తీ చేకూరి, రాష్ట్ర సమాచార హక్కు చట్టం కమిషనర్ శామ్యూల్ జోనథన్, నగరపాలక సంస్థ మేయరు కావటి శివనాగ మనోహర నాయుడు, ఎమ్మెల్యే మద్దాళి గిరిధర్, రాష్ట్ర గ్రంధాలయ పరిషత్ చైర్మన్ మందపాటి శేషగిరిరావు, మాజీ మంత్రి డొక్కామాణిక్యవర ప్రసాద్, డిప్యూటీ మేయరు వనమా బాల వజ్రబాబు, సజీలా, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ బత్తుల దేవానంద్ పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఇదిలా ఉండగా మాజీ మంత్రి నక్కా ఆనంద్‌బాబు

2లో



నీరివ్వకుంటే ఎండిపోవడమే

- పలు గ్రామాల్లో పొలాలను పరిశీలించిన రైతు, కౌలురైతు సంఘాలు
- సాగునీటి విడుదల కోసం నేడు ధర్నా

2 లో

శాంతిభద్రతలపై నిరంతర అప్రమత్తత

రేంజ్ ఐజి పాల్‌రాజు - గుంటూరులో బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి



గుంటూరు రేంజ్ నూతన ఐజిగా పాల్‌రాజు శుక్రవారం స్థానిక రేంజ్ కార్యాలయంలో ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ఎన్నికల సంవత్సరం వల్ల రాజకీయ కార్యాకలాపాలు పెరుగుతున్నాయని వీటిని నిశితంగా గమనిస్తూ ఎప్పటికప్పుడు శాంతి భద్రతల సమస్య ఉత్పన్నం కాకుండా ముందు జాగ్రత్తలు తీసుకుంటామని

2లో



రంజాన్ వేళలు

ఇఫ్తార్ (శనివారం సాయంత్రం) : 6.28

సహరీ (ఆదివారం ఉదయం) : 4.35

నీరివ్వకుంటే ఎండిపోవడమే

ప్రజాశక్తి - నకరికల్లు

నాగార్జునసాగర్ కుడి కాల్వకు నీటిని విడుదల చేసి పల్నాడు ప్రాంతంలో రైతులు ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కౌలురైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వై.రాధాకష్ణ డిమాండ్ చేశారు. మండలంలోని చేజర్ల చల్లగుండ్ల, నకరికల్లు, చీమలమర్రి రూపేనగుంట్ల, కుంకలగుంట, గ్రామాల్లో పొలాలను రైతు, కౌలురైతు సంఘాల నాయకులు శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా రాధాకృష్ణ మాట్లాడుతూ పల్నాడు ప్రాంతంలోని సాగర్ ఆయకట్టు పరిధిలోని భూముల్లో రబీలో వరి పంట సాగు చేస్తున్నారని, ఈనెల చివరి వరకు సాగునీరు అందకపోతే పంట చేతికి వచ్చే పరిస్థితి లేదని చెప్పారు. నీటి సమస్యపై శనివారం ఉదయం 10 గంటలకు అడ్డరోడ్డు వద్ద రైతు, కౌలురైతు సంఘం ఆధ్వర్యంలో ధర్నా చేస్తామని రైతులు తరలిరావాలని కోరారు. పరిశీలనలో రైతు సంఘం మండల కార్యదర్శి జి.పిచ్చారావు, నాయకులు ఈ.అప్పిరెడ్డి, చట్టు కోటేశ్వరావు, బి.కొండా నాయక్ పాల్గొన్నారు.

శాంతిభద్రతలపై నిరంతర అప్రమత్తత

(మొదటి పేజీ తరువాయి)

తెలిపారు. ఐదుగురు ఎస్పీలు, సిబ్బందిని సమన్వయం చేసుకుని ఎలాంటి శాంతిభద్రతల సమస్యలు తలెత్తకుండా పటిష్టమైన చర్యలు తీసుకుంటామన్నారు. దిశా కేసులకు సంబంధించి ఇన్‌ఛార్జి ఐజిగా బాధ్యతలు ఉన్నాయని తెలిపారు. ముఖ్యంగా మహిళలు, మైనర్ బాలికలపై భద్రతకు ప్రాధాన్యం ఇస్తామన్నారు. మహిళలపై దాడులను ప్రాథమిక దశలోనే నిరోధిస్తామని, ఇందుకు సంబంధించి ముందస్తు చర్యలు చేపడుతామని చెప్పారు. నేరాలు జరిగాక త్వరితగతిన బాధితులకు న్యాయం జరిగేలా నిందితుల అరెస్టు మొదలు శిక్షలు పడేంత వరకు కృషి చేస్తానని తెలిపారు. నిందితులను అరెస్టు చేస్తున్నా శిక్షలు పడటం ముఖ్యమని, గుంటూరులో రమ్య హత్య కేసులో నిందితునికి ఉరి శిక్ష పడినట్టు మిగతా కేసుల్లోనూ నిర్ధేశిత కాలవ్యవధిలో శిక్షలు పడేలా కృషి చేస్తామని అన్నారు. సైబర్ నేరాల అదుపునకు చర్యలు తీసుకుంటామన్నారు. సైబర్ నేరాల్లో మోసపోయే వారంతా విద్యావంతులేనని, వీరు నిరంతరం జాగ్రత్తగా ఉండాలని సూచించారు. మిస్డ్ కాల్ ఇచ్చిన మోసాలు జరుగుతున్నాయని వీటిని ప్రజలంతా గమనించాలని కోరారు. సైబర్ నేరాల్లో చదువుకున్న తెలివిగల నేరస్తులు ఎక్కువగా ఉంటున్నారని అన్నారు. గతంలో నెల్లూరు జిల్లా విజిలెన్సు ఎస్పిగా పనిచేశానని, ఈ రేంజ్‌పై అవగాహన ఉందని అన్నారు. సిబ్బంది సంక్షేమం, అధికారులకు పాలనపరమైన సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తానని తెలిపారు. అంతకు ముందు రేంజ్ కార్యాలయంలో పోలీసు సిబ్బంది ద్వారా గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం రేంజ్ పరిధిలో ఉన్న జిల్లా ఎస్‌పిలు రవిశంకర్‌రెడ్డి, (పల్నాడు), మల్లిక (ప్రకాశం), తిరుమలేశ్వరరెడ్డి (నెల్లూరు), వకుల్ జిందాల్ (బాపట్ల), ఆరీఫ్ హఫీజ్(గుంటూరు) ఐజిని మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

వేసవి కార్యాచరణ ఏదీ?

(మొదటి పేజీ తరువాయి)

ఎండుతున్నాయి. 48 వేల ఎకరాల్లో వరి సాగు చేయగా ప్రస్తుతం కంకిదశలో ఉంది. సాగర్ ఆయకట్టుపరిధిలో 1.80 లక్షల ఎకరాల్లో మిర్చి సాగు అయింది. మిర్చి చివరి కోతలకు సిద్ధం అవుతున్న తరుణంలో నీటి అవసరం ఉంది. పల్నాడు జిల్లాలో 35 వేల ఎకరాల్లో మొక్కజొన్న సాగు జరగ్గా ప్రస్తుతం కంకి దశలో ఉంది. రబీపంటలకు నీటి సరఫరా నిలిపివేయడంపై వివిధ ప్రాంతాల్లో రైతులు ఆందోళనలు చేస్తున్నారు. ఖరీఫ్, రబీ సీజన్లలో కలిపి కుడి కాలువ పరిధిలో 132 టిఎంసీలు నీరు వినియోగించుకోవాల్సి ఉండగా 200 టిఎంసీల నీరు వినియోగించుకుంటున్నట్టు అధికారులు తెలిపారు. ఇందువల్ల నీటి సరఫరా నిలిపివేసినట్టు చెబుతున్నారు. మరోవైపు ఎండల తీవ్రత పెరిగి జిల్లాలో క్రమంగా వడగాల్పులు వీస్తున్నాయి. శనివారం గుంటూరు జిల్లాలో 6 మండలాలు, పల్నాడు జిల్లాల్లో మూడు మండలాల్లో వేడిగాలులు వీస్తాయని వాతావరణ శాఖ ప్రకటించింది. ఆయా మండలాల్లో 39 నుంచి 41 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు కావచ్చునని వాతావరణ శాఖ అంచనా వేసింది. ప్రధానంగా తెనాలి, తాడికొండ, గంటూరు, దుగ్గిరాల, మంగళగిరి, చేబ్రోలు, మాచర్ల, రెంటచింతల, నర్సరావుపేట ప్రాంతాల్లో వేడిగాలులకు అవకాశం ఉందని అధికారులు తెలిపారు. శుక్రవారం రెండు జిల్లాల పరిధిలో 17 మండలాల పరిధిలో వేడిగాలులు, అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.


అంబేద్కర్‌కు ఘన నివాళి

ప్రజాశక్తి పొన్నూరు రూరల్

అణగారిన వర్గాల ప్రజలకు ఆయన వెలుగు రేఖ అని ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య అన్నారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 132వ జయంతి వేడుకలను పురస్కరించుకొని శుక్రవారం పొన్నూరు పట్టణం 23 వార్డులోని అంబేద్కర్ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పార్కు, గ్రంథాలయం, విగ్రహ ఆవిష్కరణ సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సభకు పొన్నూరు పురపాలక సంఘం కమిషనర్ డాక్టర్ ఎం రాధారెడ్డి అధ్యక్షత వహించారు. కేంద్ర మాజీ మంత్రి, ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు డాక్టర్ కత్తి పద్మారావు రచించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 700 పేజీల పుస్తకాన్ని డాక్టర్ ఉమా రెడ్డి వెంకటేశ్వర్లు ఆవిష్కరించారు. అంబేద్కర్ గ్రంథాలయానికి మాజీ కేంద్రమంత్రి డాక్టర్ ఉమ్మా రెడ్డి వెంకటేశ్వర్లు రూ. లక్ష రూపాయలు, ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య రూ.లక్షతో పాటు మరికొందరు విరాళం ప్రకటించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఉమ్మారెడ్డి భారీ కేకును కట్ చేశారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జీవిత చరిత్రపై పొన్నూరు మున్సిపల్ హై స్కూల్స్ విద్యార్థులు ఏర్పాటు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు చూపరులను ఎంతగానో అలరించాయి.

టిడిపి ఆధ్వర్యంలో .. టిడిపి సీనియర్ నాయకులు పొన్నూరు మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ ఆధ్వర్యంలో రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పొన్నూరులోని ఐల్యాండ్ సెంటర్లో ఉన్న బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి ఆయన పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. తదుపరి పార్టీ కార్యాలయం నుండి ఐల్యాండ్ సెంటర్లో ఉన్న బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం వరకు పాదయాత్రగా పార్టీ శ్రేణులతో కలిసి వచ్చిన ఆయన అంబేద్కర్ జయంతి ఉత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు.

తెనాలి: డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు వాడవాడలా ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని మున్సిపల్ వర్కర్స్ యూనియన్, కేవిపిఎస్ సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక 9వ పారిశుధ్య డివిజన్ కార్యాలయం


పొన్నూరు

వద్ద అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో సిఐటియూ డివిజన్ కార్యదర్శి కె.రవికుమార్, మున్సిపల్ వర్కర్స్‌యూనియన్ ప్రధాన కార్యదర్శి ఎం.వెంకటేశ్వర్లు, డి.పద్మ, సీహెచ్ శ్రీనివాసరావు, కె.సరళ, ఇ.నాగేంద్రబాబు, దారా రాజేష్, సచివాలయ సెక్రటరీ పాల్ పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కొత్తపేటలోని కార్యాలయంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు, క్యాండిల్స్ వెలిగించి నివాళులర్పించారు. స్థానిక కొత్తపేటలోని టిడిపి కార్యాలయంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు. పట్టణానికి చెందిన ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటి ఐక్యవేదిక సేవా ట్రస్టు ఆధ్వర్యంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. తొలుత రైల్వే స్టేషన్ కూడలిలోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించారు.

మంగళగిరి: డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా వైసీపీ ఆధ్వర్యంలో గౌతమ్ బుద్ధ రోడ్లో గల అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి, ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, రాష్ట్ర ఆప్కో చైర్మన్ గంజి చిరంజీవి, వైసిపి నాయకులు పూలమాలవేసి నివాళు లర్పించారు

.**జనసేన ఆధ్వర్యంలో..** జనసేన పార్టీ నాయకులు చల్లపల్లి శ్రీనివాసరావు, మునగపాటి వెంకట మారుతి రావు, టీ కొండలరావు, వాసా శ్రీనివాసరావు తదితరులు పూలమాల వేసి నివాళులర్పించారు.

తాడేపల్లి రూరల్: కెఎల్ విశ్వవిద్యాలయ ంలో రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు ఆధ్వర్యంలో శుక్రవారం వర్శిటీలోని సెంట్రల్ గ్రంథాలయ భవనం వద్ద నిర్వహించిన అంబేద్కర్ జయంతి వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరయిన ఆయన విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా వారు అంబేధ్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు

తుళ్లూరు: ఉద్దండరాయునిపాలెం,తుళ్లూరు తదితర రైతు దీక్షా శిబిరాలలో శుక్రవారం బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు జరిగాయి. ఉద్దండరాయునిపాలెం రైతు దీక్షా శిబిరంలో అసైన్డ్ రైతు పులి చిన్నా,మరికొందరు రైతులు అంబేద్కర్ కు పూలమాలలు వేసి నివాళు లర్పించారు.

ఫిరంగిపురం: మండల కేంద్రమైన ఫిరంగిపురంలో శాంతిపేట విజ్ఞానపురం వైసిపి కార్యాలయంలోనూ,పోలీస్ స్టేషన్, మండలంలోని బేతపూడి గ్రామ సచివాలయంలో అలాగే 17 గ్రామ పంచాయతీ సచివాలయాలలో తాడికొండ నియోజకవర్గ సమన్వయకర్త కత్తెర సురేష్ కుమార్ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 132వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండలంలోని బేతపూడి గ్రామంలో గ్రామ సభ నిర్వహించారు. గ్రామ సభలో భాగంగా ఎస్సీ కాలనీ నుంచి కరెంటు పోల్స్, సైడ్ కాలవలు, సిసి రోడ్లు శ్మశానానికి స్థలం కావాలని సచివాలయ సిబ్బందిని కోరారు. ఈ విషయంపై స్పందించిన పంచాయతీ సెక్రెటరీ ఎం.లలిత కుమారి, గ్రామ సర్పంచ్ గందూలి ఆదంబి త్వరలోనే ఈ సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

తాడేపల్లి: వైసిపి ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ మహాలక్ష్మి, కేళి వెంకటేశ్వరరావు, బి.రామకృష్ణారెడ్డి, యు.కల్యాణ్, ఎం.అంజిరెడ్డి, ఎండి గోరెబాబు తదితరులు పాల్గొన్నారు.

తాడేపల్లి: మున్సిపల్ జోనల్ కార్యాలయం వద్ద స్థానిక ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి, ఎమ్మెల్సీలు మురుగుడు హనుమంతరావు, మర్రి రాజశేఖర్, ఎంటిఎంసి కమిషనర్ యు.శారదాదేవి ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైసిపి పట్టణ అధ్యక్షులు బి.వేణుగోపాలసోమిరెడ్డి, జిల్లా కార్యదర్శి ఇ.డేవిడ్‌రాజు, ఎస్‌సి సెల్ అధ్యక్షులు ఎం.ప్రకాష్, మాజీ కౌన్సిల్‌విజయశ్రీ, పాల్గొన్నారు.జనసేన అధ్వర్యంలో తాడేపల్లి ముగ్గురోడ్డులో బి.అనిల్‌కుమార్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి నిర్వహించారు.

ఘనంగా అంబేద్కర్ విగ్రహావిష్కరణ

(మొదటి పేజీ తరువాయి)

గుంటూరులో బిఆర్ అంబేద్కర్ సర్కిల్

ఆధ్వర్యంలో పలువురు టిడిపి నాయకులు అంబేద్కర్ విగ్రహానికి ఘనంగా నివాళి అర్పించారు. దళిత, ప్రజా సంఘాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలేశారు.

జెడ్పీలో అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరణ..

గుంటూరు: అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని జెడ్పీ ప్రాంగణంలోని, పంచాయితీరాజ్ ఇంజినీరింగ్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహాన్ని జెడ్పీ ఛైర్‌పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా ఆవిష్కరించారు. కార్యక్రమంలో ప్రత్తిపాడు ఎమ్మెల్యే మేకతోటి సుచరిత, జెడ్పీ సిఇఒ మోహనరావు, వైస్ ఛైర్మన్ బి.అనురాధ, జెడ్పీటిసిలు రమేష్, వెంకటలక్ష్మి, గుల్జార్‌బేగం, పంచాయిరాజ్ ఇంజినీరింగ్ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వి.వి.మురళీకృష్ణనాయుడు, కె.సంగీతరావు, పంచాయతీరాజ్ ఎస్‌ఈ బ్రహ్మయ్య పాల్గొన్నారు.



అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన కత్తెర హెనీ క్రిస్టినా

పిడుగురాళ్లలో అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరణ.

ప్రజాశక్తి- పిడుగురాళ్ల : పట్టణంలోని ఐలాండ్ సెంటర్‌లో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కాంస్య విగ్రహాన్ని ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి శుక్రవారం ఆవిష్కరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మనుషుల మధ్య అసమానతలు తొలగి, ప్రతి ఒక్కరూ సమానమని భావన కలిగి ఉండాలన్నారు. ఎంపీ మాట్లాడుతూ ఎన్నో అవమానాలు, అసమానతలు ఎదర్కొన్న అంబేద్కర్ ఎంతో ఉన్నత స్థాయికి ఎదిగారని, ఆ స్ఫూర్తిని ప్రతిఒక్కరూ తీసుకోవాలని సూచించారు. రిజర్వేషన్లపై కొంత మంది అనవసరంగా మాట్లాడుతున్నారని, నేటికి కూడా చాలా మందికి తక్కువ కులం అనే భావనలో ఉండిపోతున్నారని, ఈ పరిస్థితిలో మార్పు కోసం రిజర్వేషన్లు కొనసాగాలని అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ కె.వెంకట సుబ్బారావు, వైసిపి నాయకులు సిహెచ్.రామారావు, ఎం.సుధీర్, జి.పవన్‌రెడ్డి, డాక్టర్ యు.నాగమల్లిఖార్జునరావు పాల్గొన్నారు.


పిడుగురాళ్లలో ..

కార్మికులకు కనీస వేతన చట్టం అమలు చేయాలి



మాట్లాడుతున్న సిఐటియు నాయకులు తదితరులు

ప్రజాశక్తి- నరసరావుపేట

కార్మికులకు సకాలంలో వేతనాలు ఇవ్వడంతో పాటు సుప్రీంకోర్టు తీర్పుఅనుసారం కనీస వేతన చట్టం అమలు చేయాలని మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు అమరారపు సాల్మన్ అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా శుక్రవారం అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా సాల్మన్ మాట్లాడుతూ నేటి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు భారత రాజ్యాంగానికి భిన్నంగా పనిచేయడం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు. సిఐటియు మండల అధ్యక్షుడు సిలార్ మసూద్ మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేసే పద్ధతుల్లో పనిచేస్తుందని రాష్ట్రాల హక్కులను హరిస్తూ రిజర్వేషన్లను ఎత్తివేయాలని చూస్తుందని మండిపడ్డారు. బిజెపి విధానాలకు వ్యతిరేకంగా పోరాటం చేసేందుకు కార్మిక లోకం సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల నాయకులు సయ్యద్ హుస్సేన్, షేక్ మస్తాన్వలి, సయ్యద్ రబ్బాని,యోహాన్, మల్లయ్య, అక్కయ్య, పిట్టా ఏసు, జీవరత్నం,అబ్రహం రవి ఉషారాణి, కె. ప్రసాద్,కె.కోటయ్య, జాన్ ఇశ్రాయేలు లుదియమ్మ దేవదాసు తదితరులు పాల్గొన్నారు.


వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

200 మందికి వైద్య పరీక్షలు

ప్రజాశక్తి - అమరావతి

మండల పరిధిలోని అత్తులూరు గ్రామంలో వట్టికుంట చారిటబుల్ ట్రస్ట్, వడ్లమూడి హాస్పిటల్ వారి సమన్వయంతో శుక్రవారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి అనూహ్య స్పందన లభించింది. సుమారు 200మంది వైద్య పరీక్షలు చేయించుకున్నారు. అవసరమైన ప్రతి ఒక్కరికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. బీపీ, షుగర్, ఈసీజీ పరీక్షలు ఉచితంగా చేసి మందుల అందించారు.

అనుమానాస్పద స్థితిలో యువకుడు మృతి

ప్రజాశక్తి-వినుకొండ



మృతుడు నాయుని దుర్గారావు

అనుమానాస్పద స్థితిలో యువకుడు మృతి చెందిన సంఘటన మండలంలోని పిట్టం బండలో శుక్రవారం జరిగింది. సేకరించిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన నాయుని దుర్గారావు (25) గ్రామంలో కూలీ పనులు చేసుకుంటూ కుటుంబ జీవనం సాగిస్తుంటాడు. గురువారం పొలం పనికి వెళ్లి వచ్చిన దుర్గారావు రాత్రి కుటుంబ సభ్యులు ఇంట్లో ఉన్న సమయంలోనే ఫ్యానుకు వేలాడుతూ మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మృతునికి భార్య దుర్గ భవాని, కుమారుడు లక్ష్మి నరసింహ కలరు. మృతదేహాన్ని పోస్టుమార్టం వినుకొండ ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

నాయుని దుర్గారావును భార్య దుర్గ భవాని మరో ఇద్దరు వ్యక్తులు కలిసి హత్య చేసి ఫ్యాన్‌కు వేలాడదీసి ఆత్మహత్యగా చిత్రీకరించారని మృతుని సోదరుడు వెంకట నరుసు తెలిపారు. గత కొంతకాలంగా భార్యాభర్తల మధ్య కలహాలు ఉన్నాయని, గురువారం గ్రామంలో కూలి పనికి వెళ్లి వచ్చిన తన సోదరుడు దుర్గారావును తన భార్య మరో ఇద్దరు వ్యక్తులతో కలిసి పథకం ప్రకారం దాడి చేసి చంపారని ఆరోపించాడు. మృతుని మెడకు, ఒంటిపై బలమైన గాయాలు ఉన్నాయని తెలిపారు. తన సోదరుడు అడ్డుగా ఉన్నాడని దుర్గ భవాని తన అనుచరులతో హత్య చేయించిందని పోలీసులకు ఫిర్యాదు చేశారు. వినుకొండ పోలీసులు అనుమానాస్పద కేసుగా నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతుని భార్య దుర్గ భవాని పోలీసులు అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు.



పేదలకు రంజన్ తోఫా పంపిణి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి:రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని స్థానిక పొన్నూరు రోడ్‌లో జాహీద్ అలీ ఎంటర్ ప్రైజెస్ ఆధ్వర్యంలో పేదలకు నిత్యావసర వస్తువులు పంపిణీ చేశారు. హుస్సేన్ నగర్‌లోని జిఎన్ క్లినిక్ వద్ద 500 పేద ముస్లింలకు రూ. 1500 విలువగల రంజాన్ తోఫా కిట్లను మహిళలుకు అందజేశారు. ముస్లిం మత పెద్దలు ప్రత్యేక ప్రార్ధనలు చేసి అనంతరం పంపిణి చేశారు. పఠాన్ మహమ్మద్ అలీ ఖాన్ మాట్లాడుతూ దానధర్మాలకు, సేవాకార్యక్రమాలకు రంజాన్ మాసం ఎంతగానో దోహద పడుతుందని అన్నారు. ప్రతి ఏటా తాము రంజాన్ తోఫా అందిస్తున్నట్లు తెలిపారు.

నేడు ద్విచక్రవాహనాల వేలం పాట

ప్రజాశక్తి -అచ్చంపేట: పలు కేసులలో పట్టుబడిన వాహనాలను అచ్చంపేట పోలీస్ స్టేషన్లో వేలం నిర్వహిస్తున్నట్లు ఎస్ఐ రవీంద్ర పాల్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పల్నాడు జిల్లా, సత్తెనపల్లి సబ్ డివిజన్, అచ్చంపేట పోలీస్ స్టేషన్ సిబ్బంది వారిచే పలు కేసులలో సీజ్ చేయబడిన 5 మోటార్ సైకిళ్ళు, ఒక ఆటో, ఒక కారు వాహనాలకు పల్నాడు జిల్లా ఎస్పి ఉత్తర్వుల మేరకు ఎస్‌డిపిఓ సత్తెనపల్లి వారి ఆధ్వర్యంలో 15 తేది శనివారం ఉదయం 11 గంటలకు అచ్చంపేట పోలీస్ స్టేషన్ ఆవరణంలో బహిరంగ వేలంపాట నిర్వహించనున్నట్లు తెలిపారు. కావున ఈ వేలంపాటలో పాల్గొనే ఆసక్తి గల పాటదారులు్ స్టేషన్ అవరణంలో వేలంపాట వేసే వాహనములు ముందుగా పరిశీలించు కోవచ్చున్నారు పాటదారులు ప్రతి ఒక్కరూ వేలంలో పాల్గొనే ముందుగా వేలం అధికారి వద్ద రూ. 5వేలు డిపాజిట్ చేసి పాల్గొనాలన్నారు.

న్యాయం జరగకపోతే సీఎం ఇల్లు ముట్టడిస్తాం..



సమావేశంలో మాట్లాడుతున్న 1998 డిఎస్‌సి అభ్యర్థులు

ప్రజాశక్తి -మంగళగిరి

ఈనెల 17వ తేదీ లోపు 1998 డీఎస్సీ క్వాలిఫైడ్ ఉపాధ్యాయులకు న్యాయం జరగకపోతే ఆ తర్వాత రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇల్లు ముట్టడిస్తామని శుక్రవారం సాయంత్రం మంగళగిరి ప్రెస్ క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో కే శ్రీనివాసరావు, పి రమేష్, పి లక్ష్మీ ప్రియ, ఏఎస్ ఆనంద పంతులు మాట్లాడుతూ తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి అసెంబ్లీలో ప్రకటించిన విధంగా 5887 మంది ఉపాధ్యాయులకు ఉద్యోగాలు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. 1998 డీఎస్సీ పోస్టింగ్ ఇచ్చిన విధానంలో మోసపోయామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. సెలక్షన్ లిస్టులో 8 జిల్లాలకు అన్యాయం జరిగిందని తెలిపారు. రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటించలేదని విమర్శించారు. కడప, కర్నూలు, ప్రకాశం, గుంటూరు, కృష్ణ, నెల్లూరు, ఉభయగోదావరి జిల్లాల్లో పాటించలేదని ఏకపక్ష విధానంతో రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా వ్యవహరించారని తెలిపారు. ఎనిమిది జిల్లాల్లో బిసి, ఎస్సీ, ఎస్టీ, వర్గాలకు, మహిళలకు, దివ్యాంగులకు ఒక పోస్టు కూడా రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ తీవ్రంగా ఎనిమిది జిల్లాల వారిని మోసం చేశారని విమర్శించారు. ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారులు సజ్జల రామకృష్ణారెడ్డి స్పందించి వెంటనే న్యాయం చేయాలని వారు కోరారు. లేనిపక్షంలో సీఎం ఇల్లును ముట్టడిస్తామని, ఉద్యోగాలు రాకపోతే ఆత్మహత్యలు చేసుకుంటామని హెచ్చరించారు.

సంక్షేమ పథకాలతోనే పేదల అభివృద్ధి

డొక్కా మాణిక్య వర ప్రసాద్

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

అంబేద్కర్ ఆలోచనలకు అనుగుణంగా సిఎం జగన్ పనిచేస్తున్నారని వైసిపి జిల్లా అధ్యక్షులు డొక్కా మాణిక్య వర ప్రసాద్ అన్నారు. శుక్రవారం బృందావన్‌గార్డెన్స్‌లో జరిగిన వైసిపి నవోత్సవాల ముగింపు, అంబేద్కర్ జయంతి కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. సభకు వైసిపి నాయకులు ఎస్‌సి సెల్ అధ్యక్షులు కృష్ణమోహన్ అధ్యక్షత వహించారు. మాణిక్య వర ప్రసాద్ మాట్లాడుతూ సంక్షేమ పథకాల ద్వారా పేదలను ఆర్థికంగా ఆదుకోవడం ద్వారానే అంబేద్కర్ చెప్పిన పేదరిక నిర్మూలనకు జగన్ కృషి చేస్తున్నట్టు తెలిపారు. ఆర్థికంగా పేదలు నిలదొక్కుకున్నపుడే సమాజంలో అసమానతలు



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ డొక్కా మాణిక్య వరప్రసాద్

తొలగుతాయని అంబేద్కర్ భావించారని తెలిపారు. అంతకు ముందు వైఎస్ఆర్, అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలువేసి నివాళి అర్పించారు. ఈ సభలో వైసిపి నాయకులు డాక్టర్ వై.షేక్, ఎం. శ్రీనివాస రెడ్డి,జోసఫ్,మాదా రాధా, రఘ్నూ్సి, శ్రీనివాస్, కె.హరికృష్ణారెడ్డి, నర్గీస్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

మిషన్ వాత్సల్యకు 20వతేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలి



మాట్లాడుతున్న అరుణ, బత్తుల పద్మావతి తదితరులు

ప్రజాశక్తి-నరసరావుపేట

రాష్ట్రంలో 18 ఏళ్ల లోపు పాటశాలల్లో విద్యను అభ్యసిస్తున్న తల్లి దండ్రులును కోల్పోయిన , నిరాదరణకు గురైన, నిరాశయులుకు మిషన్ వాత్సల్య" స్పాన్సర్ షిప్ (ప్రాయోజిత)పథకం ద్వారా ప్రతి నెలకు రూ. 4 వేలు ఆర్థిక బరోసా వస్తుందని రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు బత్తుల పద్మావతి తెలిపారు. శుక్రవారం పల్నాడు జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ కార్యాలయంలో ప్రాజెక్టు డైరెక్టర్ అరుణ అధ్యక్షతన జిల్లా సిడిపిఓలు సూపర్వైజర్ల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. పద్మావతి మాట్లాడుతూ రాష్ట్రంలో బాలల యొక్క రక్షణ , సంరక్షణ దృష్టిలో పెట్టుకొని ఈ పథకం గురించి సంభందిత మండల మరియు జిల్లా స్థాయి అధికారులుతో సమీక్షా సమావేశాలు నిర్వహించి విస్తృతంగా ప్రచారం చేస్తూ రాష్ట్రమంతా అవగాహణ కార్యక్రమాలని చేపట్టడం జరుగుతుందని తెలిపారు. అనంతరం పల్నాడు జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ అరుణ మాట్లాడుతూ అర్హులైన బాలలు ఈ నెల 20వ తేదీ లోపు దరఖాస్తులను సంభందిత అధికారులకు అందజేయాలని కోరారు.

ఉరివేసుకోని వివాహిత ఆత్మహత్య

ప్రజాశక్తి-నూజెండ్ల



మృతురాలు చిక్కుడు రత్నకుమారి

ఉరివేసుకోని వివాహిత ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని ముతరాశిపాలెం గ్రామంలో గురువారం చోటు చేసుకుంది. మృతురాలి తండ్రి ఐనవోలు పోలీస్ స్టేషన్‌లో ఇచ్చిన ఫిర్యాదు మేరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఎస్ఐ అనిల్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని ముతరాసిపాలెం గ్రామంకు చెందిన చిక్కుడు రత్న కుమారి (30) రెండో సంబంధంగా ముతరాసి పాలెం గ్రామస్తుడైన చిక్కుడు చిన్న నాసరయ్యకు ఇచ్చి 11 ఏళ్ల క్రితం పెళ్లి చెయ్యగా వారికి ఒక ఆడపిల్ల సంతానం కలిగింది. నాసరయ్యకు మొదటి సంబంధానికి చేసుకున్న భార్యకు ఒక ఆడ పిల్ల తులసి(12) సంతానం ఉంది. గురువారం నాసరయ్య, తన తల్లి పణి రాజులు ఇద్దరు కలిసి మృతురాలి పై గొడవ పెట్టుకొన్నారు. రత్నకుమారికి జీవితం పై విరక్తి చెంది చనిపోవాలనే ఉద్దేశంతో ఇంట్లో తలుపులు వేసుకొని వగ్గెకు ముందే కట్టి వున్న చీరతో ఉరి వేసుకోని ఆత్మహత్య చేసుకుంది. ఇంట్లో టీవీ చూస్తున్న తన పిల్లలైన తులసి, పాపలు తలుపు కొట్టి చూసి చుట్టూ ప్రక్కల వారిసాయంతో మృతురాలిని పైన నుండి క్రిందకు దించారు. మృతురాలి తండ్రి చీమకుర్తి మండలం, గోనేపల్లి వారి పాలెం గ్రామస్తుడైన మర్రిబోయిన వీరయ్య ఐనవోలు పోలీస్ స్టేషన్‌లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ అనిల్ కుమార్ తెలిపారు

200 మందికి ఉచిత కంటి పరీక్షలు

ప్రజాశక్తి- రెంటచింతల

మండలంలోని రెంటాల గ్రామంలో శ్రీ కామాక్షి ఐ కేర్ (చెరుకుపల్లి వారి ఆధ్వర్యంలో) ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేసి సుమారు 200 మందికి ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి మందులను అందజేశారు. ప్రతి ఒక్కరూ నేత్రాల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలను డాక్టర్ల బృందం వివరించింది. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి నవ్వులూరు భాస్కర్ రెడ్డి, పేరం చెన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.





వినుకొండలో ప్రదర్శనలో ముప్పాళ్ల నాగేశ్వరరావు, సిపిఎం, సిపిఐ శ్రేణులు



మాచర్లలో ప్రచారం ప్రారంభంలో సిపిఎం, సిపిఐ నాయకులు, కార్యకర్తలు

రాజ్యాంగాన్ని కూలదోసే కుట్రలో మతోన్మాద శక్తులు

- సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శి గుంటూరు విజయ్‌కుమార్, సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎం.నాగేశ్వరరావు
- కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలకు నిరసనగా జిల్లా వ్యాప్తంగా ప్రారంభమైన ప్రచారభేరి

నరసరావుపేట



ప్రజాశక్తి-సత్తెనపల్లి

అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని కూలదోసేందుకు ఆర్ఎస్ఎస్, బిజెపి మతోన్మాద శక్తులు యత్నిస్తున్నాయని సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శి గుంటూరు విజయ్‌కుమార్ అన్నారు. బిజెపి కేంద్రంలో అధికారంలోకి వచ్చాక కార్మికులు, దళితులకు రక్షణగా ఉన్న చట్టాలను బలహీనం చేస్తున్నారని విమర్శించారు. బిజెపి అనుసరిస్తున్న ప్రజావ్యతిరేకం, మతోన్మాద విధానాలకు నిరసనగా 'ప్రజా వ్యతిరేక నిరంకుశ మతోన్మాద బిజెపిని సాగనంపుదాం- దేశాన్ని కాపాడుదాం' నినాదంతో సిపిఎం, సిపిఐ ఆధ్వర్యంలో చేపట్టిన ప్రచారభేరీ యాత్రలు జిల్లా వ్యాప్తంగా అంబేద్కర్ జయంతి సందర్భంగా శుక్రవారం ప్రారంభమయ్యాయి. ఇందులో భాగంగా సత్తెనపల్లి పట్టణం తాలూకా సెంటర్లోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి విజయకుమార్‌తోపాటు సిపిఎం సీనియర్ నాయకులు గద్దె చలమయ్య పూలమాలలేసి నివాళులర్పించారు. అనంతరం విజయకుమార్ మాట్లాడుతూ బిజెపి పాలిత రాష్ట్రాల్లో దళిత మహిళలు, బాలికలపై తీవ్రస్థాయిలో దాడులు జరుగుతున్నాయని, పలుచోట్ల బిజెపి మంత్రులు, ఎమ్మెల్యేలు లైంగిక దాడులకు తెగబడుతున్నా వారిపై సరైన చర్యలు తీసుకోవడం లేదని అన్నారు. ఈ నేపథ్యం రాజ్యాంగ పరిరక్షణ, హక్కుల రక్షణ కోసం ప్రజలంతా ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి డి.విమల, నాయకులు కె.శివదుర్గారావు, ఎ.వీరబ్రహ్మాం, ఆర్.పురుషోత్తం, పి.ప్రభాకర్‌రావు, జి.సుసులోవ్, జె.రాజ్‌కుమార్, సైదేశ్వరరావు, జి.రజిని, జి.ఉమశ్రీ పాల్గొన్నారు.

ప్రజాశక్తి - వినుకొండ

స్థానిక శివయ్య స్తూపం సెంటర్ నుండి పల్నాడు ఆర్టీసీ బస్టాండ్ వరకూ సిపిఐ, సిపిఎం ఆధ్వర్యంలో భారీ ప్రదర్శన చేశారు. బస్టాండ్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలేసి నివాళులర్పించారు. అనంతరం స్తూపం సెంటర్లో సిపిఐ ఏరియా కార్యదర్శి బి.శ్రీనివాసరావు అధ్యక్షత సభ నిర్వహించగా సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు, సిపిఎం పల్నాడు జిల్లా కమిటీ సభ్యులు కె.హనుమంతరెడ్డి మాట్లాడారు. మోడీ, అమిత్‌షా నాయకత్వంలో ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొడుతున్నారని, మరోవైపు ప్రజల సంపదను అదాని, అంబానీల వంటి కార్పొరేట్లకు కట్టబెడుతున్నారని అన్నారు. అడవులను, భూములను విద్యుత్తు ప్రాజెక్టులను, గనులను కార్పొరేట్లకు దోచిపెడుతున్నారని, మరోవైపు ప్రజలపై ధరల భారం మోపుతున్నారని విమర్శించారు. పేదరికంతో ప్రజలు, నిరుద్యోగంతో యువత అధోగతిపాలవుతున్నారని ఆవేదన వెలిబుచ్చారు. వ్యవసాయం నుండి రైతులను తరిమేసే కుట్ర జరుగుతోందని, ఇందుకు అనుగుణంగా రాష్ట్రంలోని వైసిపి ప్రభుత్వం వ్యవహరిస్తోందని, వ్యవసాయ పంపుసెట్లకు మీటర్ల ఏర్పాటు అందులో భాగమని చెప్పారు. రాష్ట్రానికి కేంద్రం చేస్తున్న అన్యాయంపై జగన్, చంద్రబాబు, పవన్ ప్రశ్నించకుండా ప్రేక్షకపాత్ర పోషించడం దుర్మార్గమన్నారు. ఇందుకు భిన్నంగా కేరళలో వామపక్ష ప్రభుత్వం ప్రజానుకూల పాలన సాగిస్తూ ప్రత్యామ్నాయాన్ని చూపుతోందని వివరించారు. అయితే ఆ ప్రభుత్వాన్ని కూల్చడానికి బిజెపి కుట్రలు చేస్తోందని అన్నారు. ఈ విధానాలను తిప్పికొట్టడానికి సిపిఎం, సిపిఐ ఉద్యమిస్తున్నాయని, ప్రజలంతా కలిసి రావాలని కోరారు. అనంతరం సిపిఐ జిల్లా కార్యదర్శి ఎ.మారుతి వరప్రసాద్, సిపిఎం పట్టణ కార్యదర్శి బి.వెంకటేశ్వర్లు మాట్లాడారు. నాయకులు రాము, పఠాన్ లాల్‌ఖాన్, కె.శివరామకృష్ణ పాల్గొన్నారు.

ప్రజాశక్తి - నరసరావుపేట

పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేట పట్టణంలోని సిపిఐ కార్యాలయం నుండి బిఆర్ అంబేద్కర్ విగ్రహం వరకు సిపిఐ, సిపిఎం శ్రేణులు ప్రదర్శన చేశాయి. అంబేద్కర్ విగ్రహానికి నాయకులు పూలమాలలేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు డి.శివకుమారి, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి కె.రాంబాబు మాట్లాడారు. మోడీ అధికారం లోకి వచ్చాక దళితులు, మైనారిటీలపై దాడులు పెరిగాయని చెప్పారు. ఏడాదికి కోటి కోటి ఉద్యోగాలు ఇస్తామని చెప్పి యువకులను మోసం చేశారన్నారు. బిజెపి నయవంచనను ప్రజలు గమనించాలని కోరారు. కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి సిలార్ మసూద్, నాయకులు కె.ఆంజనేయులు, సుభాష్ చంద్రబోస్, రబ్బాని, నాగేశ్వరరావు, సిపిఐ పట్టణ కార్యదర్శి వి.వెంకట్, నాయకులు యు.రంగయ్య, జి.హర్ష పాల్గొన్నారు.

ప్రజాశక్తి - దాచేపల్లి

స్థానిక అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలేసి ప్రచార భేరీని ప్రారంభించారు. కేశానుపల్లిలో బైక్ ర్యాలీ నిర్వహించారు. సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఏపూరి గోపాలరావు మాట్లాడుతూ వ్యవసాయం నుండి రైతులను తరిమేసేందుకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం యత్నిస్తోందని, మూడు వ్యవసాయ చట్టాలు అందులో భాగమని అన్నారు. అయితే ఆ చట్టాలను రైతులు సుదీర్ఘ పోరాటం ద్వారా తిప్పికొట్టారని గుర్తు చేశారు. పోరాట విరమణ కేంద్రం ఇచ్చిన హామీలను అమలు చేయలేదని విమర్శించారు. పైగా ఎరువులపై సబ్సిడీని ఎత్తేసి రైతులకు భారం చేస్తోందని, లేబర్ కోడ్‌లను తెచ్చి కార్మికుల హక్కులను హరిస్తున్నారని మండిపడ్డారు. ఈ విధానాలను ప్రజలంతా ఐక్యంగా తిప్పికొట్టాలని

దాచేపల్లి



పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఆంజనేయరాజు, నరేంద్ర, విక్రం, రామయ్య, రైతు నాయకులు కె.నవజ్యోతి, బి.కోటేశ్వరరావు, సిపిఐ నాయకులు ఎం.రమణారెడ్డి, ఎం.శ్రీనివాసరెడ్డి, బి.కృష్ణారెడ్డి, టి.సత్యనారాయణ, వి.వెంకటరెడ్డి, కె.వెంకటరావు, సైదా, నరసింహారావు, ఎం.సర్వయ్య, నాగరాజు, రాజశేఖర్, ఏలియా, ఎల్.శాంతి, కోటేశ్వరరావు, ఎ.పిచ్చయ్య పాల్గొన్నారు.

ప్రజాశక్తి - మాచర్ల

దేశాన్ని కాపాడుకోవడానికి నరేంద్ర మోడీని అధికారం నుండి దించేద్దామని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎస్.ఆంజనేయులు నాయక్, సిపిఐ ఏరియా కార్యదర్శి శ్రీనివాసులురెడ్డి పిలుపునిచ్చారు. ప్రచారభేరీ ప్రారంభం సందర్భంగా స్థానిక అంబేద్కర్ సెంటర్లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం నిర్వహించిన ప్రచారంలో వారు మాట్లాడుతూ రాష్ట్ర విభజన సందర్భంగా ఇచ్చిన హామీలను కేంద్రం పూర్తిగా విస్మరించిందని, పైగా విశాఖ ఉక్కును అమ్మేందుకు పూనుకుందని అన్నారు. నోట్ల రద్దుతో ప్రజల జీవనాన్ని అస్తవ్యస్తం చేశారని, ప్రభుత్వ రంగ సంస్థల అమ్మకం ద్వారా దేశ ఆర్థిక వ్యవస్థను దెబ్బతీస్తున్నారని చెప్పారు. ఈ విధానాలను తిప్పికొట్టే పోరాటాల్లో వామపక్షాలకు ప్రజలు కలిసి రావాలని, ప్రచార భేరీని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు బి.మహేష్, ఎన్.లక్ష్మయ్య, శోభన్‌కుమార్, వెంకటరత్నం, వై.సురేష్, సిపిఐ పట్టణ కార్యదర్శి ఎం.బాబురావు, ఎం.లక్ష్మయ్య పాల్గొన్నారు.

ప్రజాశక్తి - అమరావతి

అంబేద్కర్ కూడలిలో విగ్రహానికి సిపిఎం కార్యదర్శి బి.సూరిబాబు పూలమాలలేసి ప్రచారాన్ని ప్రారంభించారు. ఎస్.రాజు, నవీన్, ఎం.శ్రీనివాసరావు, సిపిఐ కార్యదర్శి రామకృష్ణ, వి.సాంబయ్య, ఎన్.రాజు, కరిముల్లా పాల్గొన్నారు.

ప్రజాశక్తి - పిడుగురాళ్ల

పట్టణంలోని పిల్లుట్ల రోడ్డులో అంబేద్కర్ విగ్రహానికి సిపిఐ, సిపిఎం నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. సిపిఎం మండల కార్యదర్శి టి.శ్రీనివాసరావు మాట్లాడారు. రాజ్యాంగానికి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తూట్లు పొడుస్తోందని, లాల్-నీల్ శక్తులు ఐక్యంగా ఉద్యమించాల్సిన సమయం ఆసన్నమైందని అన్నారు. కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి జె.కృష్ణానాయక్, ఎస్ఎఫ్ఐ పల్నాడు జిల్లా అధ్యక్షులు కె.సాయికుమార్, సిపిఎం నాయకులు బి.వెంకటేశ్వర్లు, జి.బిక్షాలు, కె.పుల్లయ్య, ఎం.రాఘవులు, కనకారావు పాల్గొన్నారు.

పిడుగురాళ్ల



అమరావతి



మాట్లాడుతున్న వి.శివనాగరాణి

కార్మిక వాడలో ఆటాపాట

ప్రజాశక్తి - సత్తెనపల్లి

మున్సిపల్ ఆఫీస్ వద్ద స్వీపర్స్ కార్మికుల కాలనీలో ప్రజానాట్య మండలి, కెవిపిఎస్ ఆధ్వర్యంలో ఆట పాట మాట కార్యక్రమాన్ని గురువారం రాత్రి నిర్వహించారు. వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు వి.శివనాగరాణి మాట్లాడుతూ వ్యవసాయంలో పనులు తగ్గి కూలీల జీవనం దుర్భరమైందని, పనులు కల్పించడానికి వీలున్న ఉపాధి హామీ చట్టాన్ని కేంద్రం నిర్వీర్యం చేస్తోందని అన్నారు. కెవిపిఎస్ పల్నాడు జిల్లా కార్యదర్శి జి.రవిబాబు మాట్లాడుతూ దళితుల రక్షణకు చట్టాలున్నా సరిగా అమలు చేయడం లేదని, దీంతో దాడులు మరింత పెరుగుతున్నాయని చెప్పారు. ఈ నేపథ్యంలో అందరూ ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. అనంతరం ప్రజానాట్య మండలి కళాకారులు సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించారు. ప్రజానాట్య మండలి జిల్లా కార్యదర్శి టి.పెద్దిరాజు, ప్రజా సంఘాల నాయకులు జె.రాజ్‌కుమార్, నాగేశ్వరరావు, వెంకయ్య యాసారపు బాబు పాల్గొన్నారు.

సాగు నీరివ్వండి : వైవి ఆంజనేయులు

ప్రజాశక్తి - రాజుపాలెం



వరి పైరుకు నీరుందక ఎండిపోతోందని, నీరు విడుదల చేసి తమను ఆదుకోవాలని మాజీ ఎమ్మెల్యే వైవి ఆంజనేయులు వద్ద రైతులు వాపోయారు. మండలంలోని బలిజేపల్లి రైతు బొక్కా పిచ్చయ్య పొలాన్ని ఆంజనేయులు శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులు తమ సమస్యను ఆంజనేయులు వద్ద విన్నవించుకున్నారు. సాగు నీరు ఎప్పుడు విడుదల చేస్తారో? ఎప్పుడు ఆపుతారో? సమాచారం ఇవ్వడం లేదని, పంట చేతికందే సమయానికి నీళ్ల లేక ఎండిపోతోందని వాపోయారు. అనంతరం వైవి ఆంజనేయులు మాట్లాడుతూ ఈ ప్రభుత్వానికి రైతుల పట్ల దయ లేదని విమర్శించారు. రైతు కన్నీరు రాష్ట్రానికి మంచిది కాదని, సత్వరమే సాగునీరు విడుదల చేయాలని కోరారు.

ప్రజాశక్తి - రెంటచింతల

మండలంలోని మిర్చి ఐదు వేల ఎకరాలు, వరి 4200 ఎకరాల్లో సాగైందని, సాగునీరందక పైర్లు ఎండిపోతున్నాయని టిడిపి రైతు విభాగం కార్యదర్శి చేరెడ్డి కృష్ణారెడ్డి అన్నారు. ఏప్రిల్ నెల ఆఖరి వరకు సాగర్ నుంచి నీటిని అందించాలని డిమాండ్ చేశారు. మిర్చి చివర దశకు వచ్చిందని, వరి కూడా పొట్ట దశలో ఉందని అన్నారు. రెండు తడులుంటే రైతులు కొద్దిగైనా ఆదాయం పొందుతారని,, లేకుంటే పూర్తిగా నష్టమేనని అన్నారు.

చినమక్కెనలో ఎమ్మెల్యే ప్రచారం

ప్రజాశక్తి - పెదకూరపాడు

ప్రజా సంక్షేమం తమ లక్ష్యమని, సమగ్ర అభివద్ధి తమ విధానమని ఎమ్మెల్యే ఎన్.శంకరరావు అన్నారు. మండలంలోని చినమక్కెనలో శుక్రవారం ఆయన గడపగడపకు మన ప్రభుత్వం ప్రచారంలో పాల్గొన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి జగనన్న పాలనలో అందుతున్న సంక్షేమం, జరుగుతున్న అభివృద్ధిని వివరించారు. సంక్షేమ పథకాల అమలులో ఏవైనా ఇబ్బందులున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో అధికారులు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.





మంగళగిరి, గుంటూరులో సిపిఎం, సిపిఐ ప్రచార భేరీ ర్యాలీ


తాడేపల్లిలో మాట్లాడుతున్న పాశం రామారావు

ప్రజలపై భారాలు..కార్పొరేట్లకు వరాలు

ప్రచార భేరీ ప్రారంభ కార్యక్రమంలో సిపిఎం, సిపిఐ జిల్లా కార్యదర్శులు పాశం రామారావు, జంగాల అజయ్‌కుమార్

ప్రజాశక్తి-తాడేపల్లి :లౌకిక భారత రాజ్యంగాన్ని పరిరక్షించుకోవడానికి ప్రతిఒక్కరూ కంకణబద్ధులు కావాలని సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి పాశం రామారావు పిలుపునిచ్చారు. దేశంలో అంబేద్కర్ రాజ్యంగానికి బదులు మనువాద రాజ్యాంగాన్ని అమలు చేయడానికి బిజెపి ప్రయత్నిస్తుందన్నారు. శుక్రవారం అంబేద్కర్ జయంతి సందర్భంగా సిపిఎం, సిపిఐ ఆధ్వర్యంలో బిజెపి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ప్రజలను చైతన్యం చేసేందుకు ఇరుపార్టీల శ్రేణులు కదిలాయని చెప్పారు. ముందుగా పట్టణంలోని ప్రకాష్‌నగర్ సెంటర్‌లో అంబేద్కర్ విగ్రహానికి పాశం రామారావు, సిపిఐ మంగళగిరి నియోజకవర్గ సహాయ కార్యదర్శి కంచర్ల కాశయ్య పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సభకు సిపిఎం పట్టణ కార్యదర్శి బూరుగ వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు. రామారావు మాట్లాడుతూ దేశం కోసం దేశభక్తులంతా ఐక్యంగా ముందుకు రావాలని కోరారు. దేశంలో విభిన్న మతాలు, జాతులు, 3200 ఉపజాతులను దృష్టిలో పెట్టుకుని


ఫిరంగిపురంలో



తెనాలిలో

రాజ్యాంగం రాసిన అంబేద్కర్‌ను కాదని, మనువాదాన్ని తీసుకొచ్చేందుకు ప్రయత్నం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజ్యాంగ పరిరక్షణకు కులమతాలకతీతంగా అందరూ కలిసి రావాల్సిన అవసరముందని చెప్పారు. ఒకే దేశం ఒకే పన్ను అంటున్న బిజెపి ప్రభుత్వం ఒకే కులం అని ఎందుకు అనడంలేదని ప్రశ్నించారు. కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి అన్యాయం జరిగినా వైసిపి ప్రభుత్వం మౌనం వీడటంలేదన్నారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా, విభజన హామీలు అటకెక్కించారని దుయ్యబట్టారు. సిపిఐ మంగళగిరి నియోజకవర్గ సహాయ కార్యదర్శి కంచర్ల కాశయ్య మాట్లాడుతూ బిజెపి ఏది చెబితే రాష్ట్రంలో అది అమలు చేస్తున్నారని వైసిపి ప్రభుత్వాన్ని విమర్శించారు. ప్రకాష్‌నగర్ సెంటర్ నుంచి ప్రారంభమైన మోటార్ సైకిల్ ర్యాలీ ఎంఆర్‌ఒ కార్యాలయం, మున్సిపల్ కార్యాలయం, ఒకటో వార్డు, కొత్తూరు మీదుగా క్రిష్టియన్‌పేట వరకు సాగింది. ఆయా ప్రాంతాల్లో ఉన్న అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నాయకులు నివాళులర్పించారు. కార్యక్రమంలో సిపిఎం, సిపిఐ నాయకులు కొట్టె కరుణాకరరావు, వేముల దుర్గారావు, సోలా ముత్యాలరావు, వై.బర్నబస్, ఎం.దుర్గారావు, నరసింహారావు, శాస్త్రి, కె.మేరి, ఐ.ఇస్సాక్, బి.గోపాల్‌రెడ్డి, బి.రామారావు, పి.వెంకటయ్య, ఎం.డాంగ్యే, ఎం.రామారావు, యు.శివ పాల్గొన్నారు.

ఉండవల్లిలో సిపిఎం రాజధాని డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి నిర్వహించారు. దళితవాడలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు జొన్నా శివశంకరారవు, వి.వెంకటేశ్వరరావు, ఈమని రామారావు, సిహెచ్.సుందరరావు, బి.కోటేశ్వరరావు, యు.పార్థసారధి పాల్గొన్నారు.

ప్రజాశక్తి-గుంటూరు : అధికారంలోకి రావటానికి నరేంద్ర మోడీ ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలన్నీ విస్మరించి, ప్రజలపై పెనుభారాలు మోపారని సిపిఐ జిల్లా కార్యదర్శి జంగాల అజయ్‌కుమార్, సిపియం నగర కార్యదర్శి కె.నళినీకాంత్ విమర్శించారు. కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై సిపియం, సిపిఐ ప్రచార భేరి ప్రారంభంలో భాగంగా శు


తుళ్లూరులో


పెదకాకానిలో

క్రవారం స్థానిక లాడ్జి సెంటర్‌లో సభ నిర్వహించారు. సిపిఐ నగర కార్యదర్శి కె.మాల్యాద్రి అధ్యక్షతన జరిగిన సభలో జంగాల అజయ్‌కుమార్, నళినీకాంత్ మాట్లాడుతూ ప్రజా స్వామ్యం, లౌకిక వాదం, దేశ సార్వభౌమత్యం పరిరక్షణకు మోడీని గద్దె దింపాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. తాము అధికారంలోకి వస్తే వందరోజుల్లో ధరలు తగ్గిస్తామని, విదేశాల్లో మూలుగుతున్న నల్లధనం వెలికి తీస్తామని, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షిస్తామని, ఇంటికో ఉద్యోగం ఇస్తామని ఆశల పల్లకీలో ఊరేగించి, అధికారం చేపట్టాక ఒక్కటీ అమలు చేయలేదన్నారు. సభానంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సభలో సిపియం నాయకులు ఎల్.అరుణ, బి.ముత్యాలరావు, సిపిఐ జిల్లా నాయకులు వి.రాధాకృష్ణ మూర్తి, అరుణ్ ప్రసంగించారు.

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్ :ఎంటిఎంసి పరిధిలోని కొలనుకొండలో సిపిఎం సిపిఐ నాయకులు ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని, అంబేద్కర్ విగ్రహానికి సిపిఎం తాడేపల్లి మండల కార్యదర్శి దొంతి రెడ్డి వెంకటరెడ్డి, సిపిఎం గ్రామ కార్యదర్శి కాట్రగడ్డ శివన్నారాయణ పూలమాలలు వేసే నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం తాడేపల్లి మండల సీనియర్ నాయకులు జొన్న శివశంకరరావు, సిపిఐ మంగళగిరి నియోజకవర్గ నాయకులు కంచర్ల కాశయ్య, సిపిఎం నాయకులు కాట్రగడ్డ శ్రీనివాసరావు, అంబేద్కర్ యూత్ నాయకులు పీక రవి, ఎం నాగేశ్వరరావు, క్రాంతి కుమార్, తదితరులు పాల్గొన్నారు. కుంచనపల్లిలో సిపిఎం తాడేపల్లి మండల కార్యదర్శి దొంతి రెడ్డి వెంకట్ రెడ్డి అధ్యక్షతన సభ జరిగింది. సభలో సిపిఎం నాయకులు జొన్నా శివశంకర్, మండల కార్యదర్శి డి వెంకటరెడ్డి, సిపిఐ తాడేపల్లి మండల ఏరియా కార్యదర్శి ముసునూరు సుహాస్, సిపిఎం తాడేపల్లి మండల నాయకులు అమ్మిశెట్టి రంగారావు, కాజా వెంకటేశ్వరరావు, పల్లె కష్ణ, బత్తుల సంసోను, అమ్మిశెట్టి రామారావు, అమ్మిశెట్టి సుధాకర్ , కెవిపిఎస్ నాయకులు కిషోర్‌బాబు


దుగ్గిరాలలో ప్రచారం



కాజలో

ప్రసంగించారు.

ప్రజాశక్తి - మంగళగిరి : మంగళగిరిలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి సిపిఎం, సిపిఐ నాయకులు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం ప్రచార బేరి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అంబేద్కర్ విగ్రహం వద్ద నుండి దేవస్థానం రోడ్డు, గాలిగోపురం, మెయిన్ బజార్, సాదు సోడా సెంటర్, పూల మార్కెట్ సెంటర్, మిద్ది సెంటర్ మీదగా గౌతమ్ బుద్ధ రోడ్డుకు చేరుకొని, పాత బస్టాండ్ వద్ద ముగించారు. ఈ సందర్భంగా కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు జెవి రాఘవులు, సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్ ఎస్ చంగయ్య, సిపిఎం మంగళగిరి పట్టణ కార్యదర్శి వై కమలాకర్, సిపిఎం పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు వివి జవహర్లాల్, ఎం బాలాజీ, ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి బాలకృష్ణ, ఎయిమ్స్ సెక్యూరిటీ అసోసియేషన్ నాయకులు జి కోటేశ్వరావు, సిపిఐ నాయకులు చిన్ని తిరుపతయ్య, జై జానుబాబు, ఏ ప్రభాకర్, పి నాగేశ్వరావు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్ : మంగళగిరి మండలం కాజా గ్రామం పుల్లయ్య నగర్ లో సిపిఎం, సీపీఐ పార్టీ ల ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఈమని అప్పారావు, సిపిఎం నాయకులు ఈదా ప్రతాపరెడ్డి, భీమిరెడ్డి కోటేశ్వరి, సీపీఎం నాయకులు మాజీ ఎంపీటీసీ సభ్యులు ఈదా ప్రతాప రెడ్డి, సింహాద్రి సుమ , అపికట్ల ప్రకాశరావు, గోపాల రెడ్డి, ఆది శేఖర్, గోపాల రెడ్డి, పాల్గొన్నారు.

ఆత్మకూరు సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహానికి నాయకులు మొసలి పకీరయ్య, పులివర్తి ప్రసాదు పూలమాల వేసి నివాళులర్పించారు.


పెదనందిపాడులో

ప్రజాశక్తి - తెనాలి : ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ, మతోన్మాదన్ని రెచ్చగొడుతున్న బిజెపిని సాగనంపెందుకు ప్రజలు సిద్ధం కావాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎన్ భావన్నారాయణ, సిపిఐ కార్యదర్శి చెరుకుమల్లి సింగారావు పిలుపునిచ్చారు. ప్రచార భేరీ సిపిఎం నాయకులు ములకా శివసాంబిరెడ్డి అధ్యక్షతన స్థానిక రైల్వే స్టేషన్ కూడలి నుంచి అంబేద్కర్ విగ్రహానికి నివాళు లర్పించి కొనసాగించారు. కార్యక్రమంలో నాయకులు షేక్ హుస్సేన్ వలి, ధనలక్ష్మి, ఎం సాంబశివరావు, కె రవికుమార్, ఏఐఎస్‌ఎఫ్ నాయకులు వెంకటేష్ కిరణ్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి - పెదకాకాని :పెదకాకానిలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి సిపిఎం, సిపిఐ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వై నేతాజీ మాట్లాడుతూ భారత రాజ్యాంగంపై బిజెపి దాడి చేస్తుందని, ఈ పరిస్థితుల్లో దేశ స్వాతంత్రాన్ని, రాజ్యాంగ విలువలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రజలందరిపై ఉందన్నారు. కార్యక్రమంలో సిపిఐ పొన్నూరు నియోజకవర్గ కార్యదర్శి పి.సత్యనారాయణ, సిపిఎం పెదకాకాని మండల కార్యదర్శి నన్నపనేని శివాజీ, సిపిఎం నాయకులు ఎం శ్రీనివాసరావు, సిపిఐ నాయకులు బి బాబురావు, పి డేవిడ్ రాజు, ఆర్ శ్రీనివాసరావు, పాల్గొన్నారు.

ప్రజాశక్తి - తుళ్లూరు : తుళ్లూరులో సిపిఎం, సిపిఐ నాయకులు ప్రచార భేరీని అంబేద్కర్‌కు ఘన నివాళు లర్పించి ప్రారంభించారు. ఈ సందర్భంగా నాయకులు ఎం భాగ్యరాజు అధ్యక్షతన సభలో సిపిఎం రాజధాని డివిజన్ కార్యదర్శి ఎం రవి, సిపిఐ తాడికొండ నియోజక వర్గ కార్యదర్శి ముప్పాళ్ళ శివ శంకరరావు ప్రసంగించారు. కార్యక్రమంలో సిపిఎం రాజధాని డివిజన్ నాయకులు వల్లభాపురం వెంకటేశ్వరరావు, పేరం బాబురావు, ఎర్రమనేని శ్రీనివాసరావు, చింతల భాస్కరరావు, కుంభా ఆంజనేయులు, సిపిఐ నాయకులు కాబోతు ఈశ్వరరావు, కంభంపాటి దేవునిదయ, నాగుల్ మీరావలి, గుర్రం కొండ పాల్గొన్నారు. అసెంబ్లీలో విధులు నిర్వహిస్తున్న మల్టీ స్కిల్ వర్కర్లు, పారిశు ధ్య కార్మికులు వేర్వేరుగా అంబేద్కర్ చిత్రపటానికి వినతి పత్రాలు ఇచ్చారు.

పెదనందిపాడు : డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి పెదనందిపాడు, నాగులపాడు, వరగాని, పాలపర్రు గ్రామాలలో సిపిఎం పెదనందిపాడు శాఖ కార్యదర్శి దొప్పలపూడి రమేష్ బాబు ఆధ్వర్యంలో నిర్వహిం చారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఎం నాయకులు కాకుమాను నాగేశ్వరరావు ప్రసంగించారు. కార్యక్రమంలో రైతు సంఘాల ఐక్యవేదిక నాయకులు కుర్రా హరిబాబు, సిపిఎం సభ్యులు కొత్త వెంకటశివరావు, చుక్కా యానాదులు, మద్దూరి రమణ, దేవరకొండ శ్రీను, పాల్గొన్నారు.

ప్రజాశక్తి - దుగ్గిరాల : దుగ్గిరాల మండల కేంద్రంలో సిపిఎం ,సిపిఐ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు .అనంతరం ఇంటింటికి కరపత్రం పంపిణీ చేస్తూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఈమని అప్పారావు, సిపిఎం, సిపిఐ మండల నాయకులు వి సాంబశివరావు, కరీముల్లా ప్రసంగించారు.

ప్రజాశక్తి - చేబ్రోలు : చేబ్రోలు మండలంలో చీలిపాలెంలో సిఐటియు, యుటిఎఫ్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి సభ నిర్వహించారు. ఈసందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు డి. లక్ష్మీనారాయణ, యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి వెంకటేశ్వర రావు ప్రసంగించారు. కార్యక్రమంలో యుటిఎఫ్ నాయలు శ్రీనివాసరెడ్డి, వెంకటేశ్వరరావు, శ్రీనివాసరావు, ప్రకాష్, సీఐటీయూ నాయకులు హనుమంతరావు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - పొన్నూరు : సీపీఎం, సీపీఐ ఆధ్వర్యంలో ప్రచార భేరి కార్యక్రమాన్ని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు లక్ష్మీనారాయణ, సీపీఐ పొన్నూరు ఇంచార్జ్ సత్యనారాయణ ప్రసంగించారు.


పొన్నూరులో



చేబ్రోలులో



కుంచనపల్లిలో

రాజ్యాంగ నిర్మాతకు జ(ఘ)న నివాళి

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా పల్నాడు జిల్లా వ్యాప్తంగా ప్రజలు, అధికారులు, నాయకులు ఘన నివాళులర్పించారు. పట్టణాలు, మారుమూల పల్లెల్లోనూ అంబేద్కర్ విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలేశారు. పలు చోట్ల సేవా కార్యక్రమాలు చేపట్టారు.



సత్తెనపల్లి

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా విలేకర్లు

సామాజిక మార్పుకు పునాదులు వేసిన మహోన్నత వ్యక్తి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు అన్నారు. **సత్తెనపల్లి** పట్టణం తాలూకా సెంటర్‌లోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన జయంతుత్సవాల్లో ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, పల్నాడు జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్‌తో కలిసి మంత్రి పాల్గొన్నారు. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ న్యాయవాదిగా, ఆర్థికవేత్తగా, సామాజిక సంస్కర్తగా భారత రాజ్యాంగ కర్తగా దేశానికి ఆయన అందించిన సేవలు శ్లాఘనీయమన్నారు. కార్యక్రమంలో యార్డుచైర్మన్ పి.బాబురావు, వైసిపి నాయకులు పాల్గొన్నారు. తొలుత స్థానిక వైసిపి కార్యాలయంలో వేడుకలు నిర్వహించారు. పట్టణంలోని 31వార్డు అంబేద్కర్ నగర్లో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కాంస్య విగ్రహాన్ని మంత్రి అంబటి రాంబాబు, ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు ఆవిష్కరించారు. సత్తెనపల్లి మార్కెట్ యార్డు చైర్మన్ పెండెం బాబురావు అధ్యక్షత వహించిన సభలో వారు మాట్లాడుతూ అంబేద్కర్‌ను ఏ ఒక్క సామాజిక తరగతికో పరిమితం చేయొద్దని అన్నారు. దేశంలోని ప్రతిపౌరుడూ ఆయనకు రుణపడి ఉంటారని అన్నారు. ఎన్.రాజనారాయణ, టి.మురళి పాల్గొన్నారు. పల్నాడు జిల్లా జిల్లా కేంద్రమైన **నరసరావుపేటలో** పలుచోట్ల వేడుకలు నిర్వహించారు. పల్నాడు రోడ్డులోని విగ్రహానికి కలెక్టర్ ఎల్.శివశంకర్ పూలమాలలేసి నివాళులర్పించారు. స్థానిక సుబ్బారెడ్డి కాలనీలో వేడుకలు నిర్వహించగా ఎస్ఐ సురేష్, సర్పంచ్ టి.జయమ్మ, వైసిపి యువజన విభాగం పల్నాడు జిల్లా అధ్యక్షులు పి.శివారెడ్డి పాల్గొన్నారు. చెరువుకట్ట సెంటర్లో బిసి సంక్షేమ సంఘం, మాలమహానాడు ఆధ్వర్యంలో నివాళులర్పించారు. గ్రామసచివాలయంలో జలజీవన్ మిషన్ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించగా సర్పంచ్ టి.జయమ్మ, విఆర్ఓ పి.సుబ్బారెడ్డి, గ్రామ కార్యదర్శి నాగేశ్వరరావు, జలజీవన్ మిషన్ డిడబ్ల్యు ఎస్‌సి రమేష్, మండల కో-ఆర్డినేటర్ బాబూరావు పాల్గొన్నారు. పలు గ్రామాల్లో వేడుకలు నిర్వహించగా తహశీల్దార్ జి.అంకారావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. నల్లపాటి ట్రస్ట్ ఆధ్వర్యంలో గోగులపాడు ఎస్సీ కాలనీలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. తొలుత అంబేద్కర్ విగ్రహానికి ట్రస్ట్ వ్యవస్థాపకులు నల్లపాటి రామచంద్రప్రసాద్ (రాము) పూలమాలలేసి నివాళులర్పించారు. సామాన్య కుటుంబం నుంచి వచ్చిన అంబేద్కర్ ప్రపంచానికే స్ఫూర్తిగా ఎదిగారని, ఆయన అందించిన స్ఫూర్తితోనే తాను పల్నాడు జిల్లా అభివృద్ధికి కృషి చేస్తున్నాని చెప్పారు. దేశప్రగతిలో యువత భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. జెసి ఎ.శ్యామ్‌ప్రసాద్, డిఆర్ఓ వినాయకం, సోషల్ వెల్ఫేర్ డిడి ఓబులు నాయుడు, వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో చిత్ర పటానికి, పల్నాడు రోడ్డులోని అంబేద్కర్ విగ్రహానికి పల్నాడు ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి పూలమాలలేసి నివాళులర్పించారు. అదనపు ఎస్పీ (ఎఆర్) రాజు, డీఎస్పీ విజయభాస్కర్, పుడా ఛైర్మన్ మిట్టపల్లి రమేష్ పాల్గొన్నారు. మున్సిపల్ ఇంజినీరింగ్ విభాగం కార్మికులు నిర్వహించి వేడుకల్లో విభాగం అధ్యక్షులు షేక్ అల్లాబక్షు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జి.రవిబాబు మాట్లాడారు. సిఐటియు మండల అధ్యక్షులు సిలార్ మసూద్, మున్సిపల్ యూనియన్ నాయకులు సోమశేఖర్, వాసు, రంగా, శ్రీను, కోటేశ్వరరావు, ఎస్.శ్రీనివాసరావు, సామ్రాజ్యం, రమణ, బి.శ్రీను, కాశీం, రాఘవరావు కోటేశ్వరావు, బాబు, వెంకట్రావు పాల్గొన్నారు. మండలంలోని లింగంగుంట్ల పంచాయతీ కార్యాలయంలో అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలేశారు. గ్రామ కార్యదర్శి కె.వి.శివ ప్రసాద్ మాట్లాడారు. **రొంపిచర్ల** మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో చిత్రపటానికి ఎంపిపి జి.బాలనాగమ్మ, జెడ్‌పిటిసి పి.ఓబుల్‌రెడ్డి, ఎంపిడిఒ కె.మ్యాథ్యూబాబు పూలమాలలు వేసి నివాళులర్పించారు. **పిడుగురాళ్ల** కె.పుల్లయ్య, ఎం.రాఘవులు, కనకారావు పాల్గొన్నారు. శ్రీచైతన్య కళాశాలలో అంబేద్కర్ చిత్రపటానికి పల్నాడు హాస్పిటల్ అధినేత చింతలపూడి అశోక్ కుమార్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. అంబేద్కర్ ఆశయాల సాధనలో విద్యార్థులు ముందుండాలన్నారు. ఎస్ఎఫ్ఐ పల్నాడు జిల్లా అధ్యక్షుడు కె.సాయికుమార్ మాట్లాడుతూ అంబేద్కర్‌ను నేటి యువతరం ఆదర్శంగా తీసుకోవాలన్నారు. కాలేజీ ప్రిన్సిపల్ జె.శ్రీనివాసరావు, ఎస్ఎఫ్ఐ పట్టణ అధ్యక్షులు వంశీ, అధ్యాకులు, సిబ్బంది పాల్గొన్నారు. **వినుకొండ**లోని పంచాయతీరాజ్ కార్యాలయం వద్ద డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు పూలమాలలు వేసి నివాళులర్పించారు. సివిల్ జడ్జి కోర్టులో న్యాయవాద సంఘం అధ్యక్షులు చాగంటి వీరాంజనేయ చౌదరి అధ్యక్షతన అంబేద్కర్ చిత్రపటానికి జూనియర్ సివిల్ జడ్జి తౌషీద్ హుస్సేన్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. బార్ అసోసియేషన్ కార్యాలయంలో వైద్యశిబిరాన్ని జడ్జి ప్రారంభించగా న్యాయవాది, ఎం.డి.జె. కుమార్ అల్లుడు డాక్టర్ దినేష్, డాక్టర్ జ్యోతిర్మయి నేతృత్వంలో కొత్త పల్నాడు మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వారు వైద్య పరీక్షలు చేశారు. ఎం.సీతారామాంజనేయులు, కె.హనుమంతరావు పివి రమణారెడ్డి, కె.నాగేశ్వరరావు పాల్గొన్నారు. విఠంరాజు పల్లిలో విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు పూలమాలలేసి నివాళులర్పించారు. బస్టాండ్ సెంటర్లో విగ్రహానికి కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సమైక్య రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు మాచర్ల బుజ్జి, కె.అప్పారావు పూలమాలలేశారు. ఎల్.ఎలీషా, పి.రాజు, చంద్రశేఖర్ ఆర్టీసీ కండక్టర్ ఏడుకొండలు, రవి పాల్గొన్నారు. ఆర్టీసీ బస్టాండ్ వద్ద విగ్రహానికి టిడిపి నాయకులు పి.వి సురేష్‌బాబు పూలమాలలేశారు. ఎన్.రామకోటేశ్వరరావు, షమీంఖాన్, పి.దాసయ్య, సిద్దయ్య పాల్గొన్నారు. **అచ్చంపేట**లోని బుడగ జంగాల కాలనీలో డిబిఆర్‌సి ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించగా ఎస్ఐ కె.రవీంద్రపాల్ హాజరయ్యారు. పులిహోర పంపిణీ చేశారు. ఎస్.అశోక్, సిహెచ్.చంద్రయ్య, ఎస్.నరసింహారావు, ఎన్.చంద్రబాబు, కె.వీరబాబు పాల్గొన్నారు. **చిలకలూరిపేటలోని** శారద హైస్కూల్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి వ్యవసాయ కార్మిక సంఘం, కెవిపిఎస్ ఆధ్వర్యంలో నాయకులు హనుమంత రావు పూలమాలలేసి నివాళులర్పించారు. సిఐటియు మండల కార్యదర్శి పి.వెంకటేశ్వర్లు మాట్లాడారు. ఎం.విల్సన్, ఎస్.బాబు, కె.రోశయ్య, పి.శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఎంఆర్‌పిఎస్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. తహశీల్దార్ కార్యాలయం, గాంధీ పార్క్ సెంటర్, నరసరావుపేట సెంటర్ల వద్ద గల అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలేశారు. పల్నాడు జిల్లా కన్వీనర్ ఎ.బాబుమాదిగ మాట్లాడారు. కె.క్రాంతి మాదిగ, ఇరత నాయకులు పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో చిత్రపటానికి ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి గోవిందు శంకర్ శ్రీనివాస్ పూలమాలలేసి నివాళులర్పించారు. **యడ్లపాడు** తహశీల్దార్, మండల పరిషత్ కార్యాలయాల్లో చిత్రపటాలకు తహశీల్దార్ నాగమల్లేశ్వరరావు, ఎంపిపి పి.ఝాన్సీ పూలమాలలేశారు. స్థానిక శాఖా గ్రంథాలయంలో చిత్రపటానికి వై.సంజీవరావు పూలమాలలేసి నివాళులర్పించారు. కొత్త సొలసలో జై భీమ్ యూత్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు దిశ డిఐజి బి.రాజకుమారి దంపతులు ఆవిష్కరించారు. **రెంటచింతల**లోని టైల్‌పాండ్ ప్రాజెక్టు ఆవరణలో విగ్రహానికి ప్రాజెక్ట్ ఎస్సీ వెంకటరమణ పూలమాలలేశారు. రైల్వేస్టేషన్ రోడ్‌లోని విగ్రహానికి సిపిఎం నాయకులు టి.నాగేశ్వరరావు పూలమాలలేశారు. పలు ప్రాంతాల్లో వేడుకలు నిర్వహించగా ఎంపిపి డి.చౌడేశ్వరి, సర్పంచ్ పి.రామయ్య, ఎం.నాగేశ్వరరావు, జి.శ్రీనివాసరావు మాట్లాడారు. **మాచర్ల**లోని పార్క్ సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహానికి అర్బన్ సిఐ బాలక్రిష్ణ, వివిధ పార్టీలు, సంఘాల నాయకులు పూలమాలలు వేశారు. క్రిష్ణవేణి టాలెంట్ స్కూల్ వద్ద అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేశారు. **ముప్పాళ్ల**లోని పలు కార్యాలయాల్లో చిత్రపటాలకు తహశీల్దార్ భవానీశంకర్ ఎంపిడిఒ శ్రీనివాసరావు పూలమాలలు వేశారు. నార్నెపాడులో విగ్రహానికి దళితమహాసేన రాష్ట్ర అధ్యక్షులు చెల్లి కిషోర్, కెవిపిఎస్ పల్నాడు జిల్లా అధ్యక్షులు సిహెచ్.నాగమల్లేశ్వరరావు పూలమాలలేసి నివాళులర్పించారు. ముప్పాళ్ల ఎస్సీ కాలనీలో అభినందన నీడి అండ్ ఆర్ఫన్ సేవా సొసైటీ అధ్యక్షులు కె.సురేంద్రబాబు ఆధ్వర్యంలో చిన్నారులకు పెన్నులు, చాక్లెట్లు, బిస్కెట్లు పంపిణీ చేశారు. **నాదెండ్ల**లో జయంతి వేడుకలు నిర్వహించగా జ్ఞానేశ్వర ఫౌండేషన్ చైర్మన్ షేక్ జాన్‌సైదా ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. **పెదకూరపాడు**, లగడపాడు గ్రామాల్లో అంబేద్కర్ విగ్రహాలకు ఎమ్మెల్యే ఎన్.శంకరరావు పూలమాలలేసి నివాళులర్పించారు. విగ్రహానికి టిడిపి మండల అధ్యక్షులు ఎ.రమేష్ ఆధ్వర్యంలో పూలమాలలేశారు. **నూజెండ్ల** మండలంలోని పాత ఉప్పలపాడులో విగ్రహానికి టిడిపి నాయకులు కె.బర్నా పూలమాలలేశారు.


సత్తెనపల్లి మండలం రెంటపాళ్ల


నరసరావుపేట మండలం లింగంగుంట్ల


వినుకొండ


పెదకూరపాడు


యడ్లపాడు మండలం కొత్త సొలస


చిలకలూరిపేట


రెంటచింతల

'నీరివ్వకుంటే మంత్రి ఇంటి ముట్టడి'

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

నాగార్జున సాగర్ ఆయకట్టుకు రెండ్రోజుల్లో నీటిని విడుదల చేయకుంటే మంత్రి అంబటి రాంబాబు ఇంటిని ముట్టడిస్తామని జనసేన జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు అన్నారు. ఈ మేకరు పట్టణంలో శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. ఇసుక ఎలా దోచుకోవాలో, కొండలు గుట్టలు ఎలా తవ్వకోవాలో అనే ఆలోచన తప్ప రైతుల సమస్యలుపై మంత్రికి ఆలోచన లేదని విమర్శించారు. సాగునీరు విడుదల చేయకపోతే మంత్రి అంబటి రాంబాబును సత్తెనపల్లి రాకుండా అడ్డుకుంటామని చెప్పారు. ఈ నేపథ్యంలో మంత్రి ఇంటి వద్ద పోలీసుల బందోబస్తు ఏర్పాటు చేశారు. జనసేన కార్యాలయం వద్ద పోలీసులు భారీగా మోహరించారు.

పలు సొసైటీలకు నూతన చైర్మన్లు

ప్రజాశక్తి - యడ్లపాడు

రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రివిడదల రజిని ఆదేశాల మేరకు చిలకలూరిపేట నియోజకవర్గంలోని పలు సొసైటీలకు నూతన చైర్మన్లను నియమించారు. యడ్లపాడు సొసైటీ చైర్మన్‌గా బసల శివరామకృష్ణ, మురికిపుడికి ఆరుమళ్ల వెంకటశివ, గణపవరానికి మంగు ఏడుకొండలు, నాదెండ్లకు కోరుగుంట్ల వెంకటరెడ్డి, కోమరవేల్లిపాడుకు కొండవీటి ఆంజనేయులు, మద్రిపాలేనికి ఓరుగంటి పూర్ణయ్య నియమితులయ్యారు.


బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న అధికారులు, సిబ్బంది

అగ్నిమాపక వారోత్సవాలు ప్రారంభం

ప్రజాశక్తి - చిలకలూరిపేట

నియోజకవర్గ కేంద్రమైన చిలకలూరిపేటలో అగ్నిమాపక వారోత్సవాలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. స్థానిక అగ్నిమాపక కేంద్రం వద్ద నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా తొలుత విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన వారికి పల్నాడు జిల్లా అగ్నిమాపక అధికారి ఉప్పాల శరత్‌బాబు, కార్యాలయ అధికారి ఎస్.భాస్కర్‌బాబు పూలమాలలేసి నివాళులర్పించారు. లీడింగ్ ఫైర్‌మాన్ ఎస్.వెంకయ్య మాట్లాడుతూ అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. కేంద్రం వద్ద ప్రత్యేక ప్రదర్శన కోసం ఎగ్జిబిషన్ స్టాల్‌ను ఏర్పాటు చేశామని, ప్రతిరోజూ ఉదయం 10:30 నుం డి 11:30 వరకు ఎవరైనా వచ్చి చూడొచ్చని చెప్పారు. అనంతరం బ్రోచర్లను డాక్టర్ ఎన్.మోజేష్ కుమార్ ఆవిష్కరించారు. ఆర్.మాణిక్యరావు, వి.నాగేశ్వరరావు, ఎం.రాము, పవన్ కుమార్, సుబ్బారావు, శివనాగేశ్వరావు, చిన్నబ్బాయి, రాజు, కరిముల్లా, రామకృష్ణ, పాల్గొన్నారు.

పోలీసులకు టోపీలు, కళ్లజోళ్లు అందజేత

ప్రజాశక్తి - నరసరావుపేట

నరసరావుపేట పట్టణ, పరిసర ప్రాంతాల్లో విధులు నిర్వహిస్తున్న పోలీసులు, ట్రాఫిక్ కానిస్టేబుళ్లకు టోపీలు, క్యాప్స్ కళ్ళజోళ్లు, విజిళ్లను పల్నాడు జిల్లా అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ మిట్టపల్లి రమేష్ శుక్రవారం అందించారు. స్థానిక ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్లో నిర్వహించిన కార్యక్రమానికి డీఎస్పీ సిహెచ్ విజయభాస్కరరావు అధ్యక్షత వహించగా రమేష్ మాట్లాడుతూ వేసవి నేపథ్యంలో రోడ్లపై విధులు నిర్వహిస్తున్న వారికి ఎండ, దుమ్ము నుండి స్వల్ప రక్షణ కోసం వీటిని తన సొంత నిధులతో సమకూర్చినట్లు చెప్పారు.



నేడు గుంటూరు ఛానల్‌కు నిధులు కేటాయించాలని ధర్నా


సమావేశంలో మాట్లాడుతున్న రైతు సంఘాల ఐక్యవేదిక నాయకులు

ప్రజాశక్తి–పెదనందిపాడు

గుంటూరు ఛానల్‌ను పర్చూరు వరకు పొడిగించాలని, భూసేకరణకు వెంటనే నిధులు కేటాయించి త్వరితగతిన పనులు పూర్తి చేయాలని శనివారం 10 గంటలకు గుంటూరు జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహిస్తున్నట్లు రైతు సంఘాల ఐక్యవేదిక నాయకులు కుర్రా హరిబాబు, కొత్త వెంకటశివరావు, కాకుమాను నాగేశ్వరరావులు తెలిపారు. పెదనందిపాడులో జరిగిన పత్రికా విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ సుదీర్ఘకాలం నుంచి గుంటూరు ఛానల్ తొలగింపు సమస్య ఉందని, వివిధ రైతు సంఘాల ఆధ్వర్యంలో అనేక ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని తెలిపారు. ఎన్ని ప్రభుత్వాలు మారినా ఈ కాలువ పొడిగింపు పనులు పూర్తి కాలేదని తెలిపారు. ప్రభుత్వం భూసేకరణకు రాష్ట్ర బడ్జెట్లో నిధులు కేటాయించకపోవడం సమంజసం కాదన్నారు. వెంటనే నిధులు కేటాయించి భూ సేకరణ జరిపి కాలువ పనులు పూర్తి చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కాలువ పూర్తయితే పెదనందిపాడు, కాకుమాను, పర్చూరు, ప్రత్తిపాడు మండలాలలో 50వేల ఎకరాలకు సాగునీరు, 50 గ్రామాలకు తాగునీరు లభిస్తుందని ఇటువంటి కీలకమైన ప్రాజెక్టు పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం వహించడం తగదన్నారు. భూసేకరణకు వెంటనే నిధులు కేటాయించాలని ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు రేపు జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగే ధర్నా కార్యక్రమంలో పెద్ద ఎత్తున రైతు సోదరులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో రైతు సంఘాల ఐక్యవేదిక నాయకులు నరిశెట్టి ఆచారి, బండి శంకరయ్య, దొప్పలపూడి రమేష్‌బాబు, లావు వెంకట నాగేశ్వరరావు, చుక్కా యానాదులు పాల్గొన్నారు.


ఉపవృత్తుల చిహ్నాలను చూపుతున్న నాయకులు

ఆగస్టు 7వతేదీ నాటికి నేతన్న విగ్రహం ఏర్పాటు

ప్రజాశక్తి – మంగళగిరి

ఎన్‌ఆర్‌ఐ హాస్పిటల్ వద్ద ఉన్న వై జంక్షన్‌లో ఆగస్టు 7 నాటికి నేతన్న విగ్రహం ఏర్పాటు చేయనున్నట్లు స్థానిక ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి, ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావులు తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం ఎమ్మెల్యే నేతన్న విగ్రహం, ఉపవృత్తుల చిహ్నాల నమూనాల ఫోటోలు అందించాలని కోరిన మేరకు మంగళగిరి చేనేత పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో వాటిని ఒక చిన్న బైండింగ్ రూపంలో ఎమ్మెల్యే ఆర్కే, ఎమ్మెల్సీ మురుగుడు, మున్సిపల్ కమిషనర్ యు. శారదా దేవిలకు అందజేశారు. ఈ ఏడాది ఆగస్టు 7వ తేదీ జాతీయ చేనేత దినోత్సవం నాటికి విగ్రహం ఏర్పాటుకు ప్రయత్నం చేస్తామని చెప్పినందుకు ఎమ్మెల్యే,ఎమ్మెల్సీ, మున్సిపల్ కమిషనర్‌లకు కమిటీ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చేనేత పరిరక్షణ కమిటీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జి.మణి, పి.నాగేశ్వరరావు, కమిటీ నాయకులు పి. బాలకృష్ణ, ఆర్. శివ సత్యనారాయణ, కె. కోటేశ్వరరావు, డి.రామారావు, జి. వెంకట సుబ్బారావు, కె.వెంకటేశ్వరరావు లు పాల్గొన్నారు.


వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యులు

350 మందికి వైద్య పరీక్షలు

ప్రజాశక్తి పెదనందిపాడు రూరల్

అంబేద్కర్ జయంతి సందర్భంగా పెదనందిపాడులో సేవాశక్తి చారిటబుల్ ట్రస్ట్ వారు పత్తిపాడు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ షేక్ ఖాసిం పీరా సహకారంతో శుక్రవారం ఉచిత మెగా వైద్య శిబిరం, వస్త్రాల పంపిణీ కార్యక్రమాలు నిర్వహించారు. హెల్ప్ హాస్పటల్ విజయవాడ డాక్టర్లు తులసి హాస్పటల్ గుంటూరు డాక్టర్లు, స్థానిక ఎస్‌ఆర్‌కె హాస్పిటల్ డాక్టర్‌ల సహకారంతో 350 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. అనంతరం ఐఆర్‌ఎస్ విశ్రాంత అధికారి మేకతోటి దయాసాగర్ 150 మంది పేదలకు ఉచితంగా వస్త్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ వ్యవస్థాపకులు కొమ్మినేని గోపి అధ్యక్షులు శాంతి బాబు, కోశాధికారి లోకేష్, ఎంపిపి హెప్సీబా, ఉప ఎంపిపి కాసింబి, సర్పంచ్ పద్మారావు, పలువురు ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం



మాట్లాడుతున్న వివిఎస్ లక్ష్మణరావు

ప్రజాశక్తి–పెదనందిపాడు

పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే అనారోగ్యాల భారిన పడకుండా ఆరోగ్యంగా ఉంటామని డివిల్‌పిఓ వివిఎస్ లక్ష్మణరావు అన్నారు. శుక్రవారం పెదనందిపాడు పంచాయతీ కార్యదర్శి బి. శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగన గ్రామ సభలో ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొని మాట్లాడారు. ముందుగా అంబేద్కర్ జయంతి సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం లక్ష్మణరావు మాట్లాడుతూ జగనన్న స్వచ్ఛ సంకల్ప కార్యక్రమాన్ని ప్రజలందరికీ చేరువ చేయాలని అధికారులకు సూచించారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకుంటే అనారోగ్య భారిన పడకుండా ఉంటామని తెలిపారు. అలాగే ప్రజలందరూ ఇంటి పన్నులను నూరు శాతం బకాయిలు లేకుండా చెల్లించి పంచాయతీల అబివృద్ధికి తోడ్పడాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ ఎన్ సాయి లీల, ఉప ఎంపిపి షేక్ కాసింబి, ఏపిఎం ఎం. సుబ్బారావు, పెదనందిపాడు సర్పంచ్ దాసరి పద్మారావు, సర్పంచ్ డి. రాంబాబు, కార్యదర్శి ఆరె పృద్వీ,ఎంపిటిసి మేడిద మాలతి , పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

జర్నలిస్ట్ సుబ్బారావుకు అంబేద్కర్ ఎక్సలెన్స్ అవార్డు ప్రధానం


సుబ్బారావు దంపతులను సత్కరిస్తున్న ఫెడరేషన్, టాలెంట్ ఎక్స్‌ప్రెస్

ప్రజాశక్తి –తెనాలి

ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ నిర్వహణలో టాలెంట్ ఎక్స్ ప్రెస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. కార్యక్రమంలో భాగంగా పట్టణానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ మేకల సుబ్బారావుకు అంబేద్కర్ ఎక్స్ లెన్సీ అవార్డ్ 2023ను కనపర్తి రత్నాకర్ అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన పురస్కార ప్రదానోత్సవ సభకు ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ డివిజన్ అధ్యక్షుడు మంచికలపూడి రవికుమార్ అధ్యక్షత వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రపంచ మేధావి, దేశానికి దిక్సూచి అయిన మహనీయుడు అంబేద్కర్ పేరున అవార్డు ప్రధానోత్సవం ఎంతో ప్రతిష్టాత్మకమైందని ,పురస్కార గ్రహీత సుబ్బారావును అభినందించారు. నియోజక వర్గ ప్రెసిడెంట్ అంబటి శ్యామ్ సాగర్ మాట్లాడుతూ అంబేద్కర్ ఎక్స్ లెన్సీ అవార్డులను టాలెంట్ ఎక్స్ ప్రెస్ పేరిట ప్రదానం చేయటం శ్లాఘనీయమన్నారు. కార్యక్రమంలో నిర్వాహకులు రత్నాకర్ , ఉపాధ్యాయ సంఘ నాయకులు, అంబేద్కర్ వాది కనపర్తి బెన్హర్, ఫెడరేషన్ డివిజన్ కార్యదర్శి డి. కోటేశ్వరరావు, జి. ప్రభాకరరావు, ఎస్ఎస్ జహీర్, జి. ప్రకాషరావు, డి.నాగరాజు, డి.వేంకటేశ్వరరావు, ఎం. శ్రీకాంత్, చంద్రశేఖర్, సుబ్బారావు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కుంచనపల్లిలో అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ ప్రారంభం


హెల్త్ సెంటర్ ప్రారంభంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఆర్కే, ఎమ్మెల్సీలు,తదితరులు

ప్రజాశక్తి–తాడేపల్లి రూరల్

ఏంటీఎంసీ పరిధిలోని కుంచనపల్లిలో డాక్టర్ వైయస్సార్ అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ శుక్రవారం మధ్యాహ్నం (ఎమ్మెల్సీలు మర్రి రాజశేఖర్, మురుగుడు హనుమంతరావు, మంగళగిరి ఎమ్మెల్యే ఆళ్ళ రామకష్ణారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆర్కే మాట్లాడుతూ సుమారు రూ.7.50 కోట్ల నిధులతో ప్రైమరీ హెల్త్ సెంటర్‌ను నిర్మించామని తెలిపారు. అన్ని సదుపాయాలతో తాడేపల్లి మండల ప్రజలకు ఈ హెల్త్ సెంటర్ ఎంతగానో ఉపయోగపడుతుందని ఆయన తెలిపారు. శనివారం నుండి వైద్య సేవలు ప్రారంభమవుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మంగళగిరి తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శారదా దేవి, వైసిపి తాడేపల్లి మండల నాయకులు ఎం.వివేకానంద రెడ్డి, గ్రామ నాయకులు మిరియాల రాంబాబు, ఎ.నాగయ్య, కె.సాంబిరెడ్డి, డి. తిరుమలరెడ్డి, ఇప్పటం సొసైటీ అధ్యక్షులు కె. శివ నాగేశ్వరరావు, చాగంటి వెంకటరెడ్డి, ఎన్. డేవిడ్, జి. తాతారావు, బి.విజయేందర్ రావు, తదితరులు పాల్గొన్నారు.


మల్లేశ్వరరావుకు జ్ఞాపిక అందిస్తున్న ఉత్సవ కమిటీ సభ్యులు

పౌరాణిక కళాకారుడు మల్లేశ్వరరావుకు సత్కారం

ప్రజాశక్తి–తెనాలిరూరల్

మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాల్లో భాగంగా స్థానిక పెమ్మసాని థియేటర్లో శుక్రువారం ఎన్టీఆర్ నటించిన మనుషులంతా ఒక్కటే చిత్రాన్ని ఉచితంగా ప్రదర్శించారు. కళాకారులను సత్కరించే కార్యక్రమంలో పట్టణానికి చెందిన ప్రముఖ పౌరాణిక నాటక కళాకారుడు ఎర్రు మల్లేశ్వరరావును జగ్గడిగుంటపాలెం పార్టీ నాయకులు కాటం రవికుమార్, జొన్న శ్రీను, బండ శ్రీను, బలగోని జగదీష్, గిరి ఆంజనేయులు, బడే, శ్రీరామమూర్తి తదితరులు ఎన్టీర్ జ్ఞాపికను అందజేసి సత్కరించారు. థియేటర్ కమిటీ సభ్యులు పెమ్మసాని పోతురాజు, డాక్టర్ అయినాల మల్లేశ్వరరావు, సోమవరపు సాంబశివరావు, ఈదర శ్రీనివాసరావు, ఎన్టీఆర్ జగన్, ముప్పానేని రాఘవరావు, గుమ్మడి ప్రసాద్, దాసరి నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.


పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య

అగ్నిమాపక వారోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి –పొన్నూరు రూరల్

పట్టణంలోని అగ్నిమాపక దళ కేంద్రం కార్యాలయంలో శుక్రవారం ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య అగ్నిమాపక వారోత్సవాల గోడపత్రికలను ఆవిష్కరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ అగ్ని ప్రమాదాలు నివారించడంలో సిబ్బంది చేస్తున్న కృషి సంతోషకరమన్నారు.అగ్ని ప్రమాదాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిందని ఫైర్ స్టేషన్ ఆఫీసర్ కొండపల్లి ప్రసాద్ రావు అన్నారు. ఈ నెల 20వ తేది వరకు వారోత్సవాల కార్యక్రమాన్ని చేపట్టి గ్రామ ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ ఆకుల వెంకటేశ్వర్లు, ఫైర్ స్టేషన్ సిబ్బంది, వైసిపి నాయకులు పాల్గొన్నారు.


సాల్మన్‌జక్రయ్యను పరామర్శిస్తున్న వల్లభనేని వెంకట్రావు

సాల్మన్‌జక్రయ్యకు పరామర్శ

ప్రజాశక్తి–తాడేపల్లి

పట్టణంలోని బ్రహ్మానందపురంలో టిడిపి నాయకులు టి.సాల్మన్‌జక్రయ్యకు ఇటీవల కుడికాలుకు శస్త్రచికిత్స నిర్వహించారు. ఈ క్రమంలో శుక్రవారం బ్రహ్మానందపురంలోని అతని ఇంటికి వెళ్లి టిడిపి పట్టణ అధ్యక్షులు వల్లభనేని వెంకట్రావు. బి.రామకృష్ణారావు, పీటర్‌పాల్, కంచర్ల శివప్రసాదరావు ఆయనను పరామర్శించారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

కన్నాను అడ్డుకున్న కార్పొరేటరు భర్త

అంబేద్కర్‌కు వేసిన దండ తొలగింపు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

స్థానిక లాడ్జి సెంటర్‌లో అంబేద్కర్ జయంతి కార్యక్రమంలో వివాదం ఏర్పడింది. లాడ్జి సెంటర్లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసేందుకు శుక్రవారం ఉదయం అక్కడికి వచ్చిన మాజీమంత్రి కన్నా లక్ష్మీనారాయణను స్థానిక అరండల్‌పేట కార్పొరేటర్ భర్త బి.కిషోర్, అతని అనుచరులు అడ్డుకున్నారు. అంబేద్కర్ విగ్రహం ఉన్న ఐలాండ్ ను ఆధునికరించామని, కొద్దిసేపట్లో ఐలాండ్ ప్రారంభోత్సవం ఉన్నందున అప్పటివరకు ఎవరు దండలు వేయకూడదని స్థానిక కార్పొరేటర్ ఉషారాణి భర్త కిషోర్ లక్ష్మీనారాయణ అడ్డుకున్నారు. కిషోర్‌తో కన్నా అనుచరలు వాగ్వావాదానికి దిగారు. ఎప్పుడో ఏర్పాటు చేసిన విగ్రహం ఇప్పుడు ప్రారంభించడంఏమిటని వారు కిషోర్‌ను ప్రశ్నించారు. ఐలాండ్‌కు, విగ్రహంకు సంబంధం లేదని వాదించారు. ఈనేపధ్యంలో కన్నా లక్ష్మీనారాయణ అంబేద్కర్ విగ్రహానికి. దండ వేసి వెళ్లిపోయారు. వెంటనే ఆగ్రహం వ్యక్తం చేసిన కార్పొరేటర్ భర్త బోడపాటి కిషోర్ కన్నా వేసిన దండను అంబేద్కర్ విగ్రహం నుంచి తొలగించారు. దీంతో వివాదం ఏర్పడింది. ఐలాండ్ ప్రారంభోత్సవం సందర్భంగా కొద్దిసేపు ఉద్రిక్తత ఏర్పడింది అనంతరం ఘటన అక్కడికి చేరుకున్న మంత్రి మెరుగ నాగార్జున, మేయర్ కావటి మనోహర్ నాయుడు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఐలాండ్ ను ప్రారంభించారు. దళిత కార్పొరేటర్ ను అడ్డుకొని దౌర్జ్యానికి పాల్పడిన కన్నా అనుచరుల పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ మేయర్ కావటి మనోహర్‌నాయుడు డిమాండ్ చేశారు.

కోడికత్తి, వివేకా హత్యకు టిడిపికి సంబంధం లేదు

మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

వైఎస్ జగన్ ప్రతిపక్ష నాయకుడిగా ఉన్నప్పుడు జరిగిన కోడికత్తి కేసు, వైఎస్ వివేకా హత్య కేసుల్లో టిడిపికి ఏ మాత్రం సంబంధం లేదని ఇప్పటికే దర్యాప్తు సంస్థలు తేల్చాయని మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అన్నారు. గుంటూరు బృందావన్‌గార్డెన్స్‌లో శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఈ కేసుల్లో జగన్ టిడిపిపైనే అనేక ఆరోపణలు చేశారని, వైసిపి అధికారంలోకి వచ్చిన తరువాత ఈ కేసులను దర్యాప్తు చేసిన కేంద్ర దర్యాప్తు సంస్థలే టిడిపికి సంబంధం లేదని ఇప్పటికే తేల్చాయని అన్నారు. ముఖ్యమంత్రి పాపాలు పరాకాష్టకు చేరాయని, నేరాలు, ఘోరాలు హద్దులు లేకుండా పోయాయని చెప్పారు. రూ. లక్షల కోట్ల ప్రజల సొమ్ము దోచుకోవడానికి జగన్ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని అన్నారు.మరోపక్క ప్రతిపక్ష నేతలపై జరుగుతున్న దాడులు, అక్రమ కేసులు, పరిశ్రమల మూతలు తప్ప రాష్ట్రంలో సాధించింది ఏమి లేదని అన్నారు. కేంద్రం చేతిలో ముఖ్యమంత్రి కీలుబొమ్మ మాదిరిగా మారిపోయాడని అన్నారు. విశాఖ ఉక్కు పరిశ్రమపై కేంద్ర మంత్రి వచ్చి అప్పుల ఊబి నుంచి బయటకు తెస్తాం అని చెప్పడంతో ముఖ్యమంత్రి తెల్లమొఖం వేయాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. ఉభయ రాష్ట్రాలకు చెందిన ప్రతిపక్ష పార్టీలనేతలు విశాఖ ఉక్కుకోసం పోరాటానికి సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి విశాఖ ఉక్కు పరిశ్రమ ను గాలికి వదిలేశారని ప్రత్యేక హెూదాపె చోద్యం చూస్తూ కూర్చోవడం ఏమిటని ప్రశ్నించారు. విశాఖ ఉక్కు పరిశ్రమ పై జగన్ మౌనం వహించడంతో కేసిఆర్ ముందుకు వచ్చారని అన్నారు.

అనిల్ కుమార్‌కు బాబు జగ్జీవన్‌రామ్ పురస్కారం

ప్రజాశక్తి - గుంటూరు



డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా పుడమి సాహితీ వేదిక నల్గొండ ఆధ్వర్యంలో జయంతి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. శుక్రవారం నిర్వహించిన ఈ ఉత్సవాల్లో వివిధ రంగాల్లో కృషి చేస్తున్న వారికి బాబు జగ్జీవన్ రామ్, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, జ్యోతిరావు పూలే పురస్కారాలు ప్రదానం చేశారు. పల్నాడు జిల్లా మాచర్ల పట్టణానికి చెందిన దార్వేముల అనిల్ కుమార్ సామాజిక, సాహిత్య సేవా రంగంలో కృషి చేస్తున్నందుకు గాను బాబు జగ్జీవన్ రామ్ పురస్కారాన్ని ఆ సంస్థ అధ్యక్షులు చిలుముల బాల రెడ్డి, ముఖ్య అతిథులుగా విచ్చేసిన భక్త రామదాసు 13వ తరం వారసులు కంచర్ల శ్రీనివాస్, శ్రీనాథ కవి సార్వభౌముని పదవతరం వారసుడు డాక్టర్ కావూరి శ్రీనివాసరావు చేతులు మీదగా ప్రదానం చేశారు.



యూఎస్ పోలో వస్త్ర షోరూమ్ ప్రారంభం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

స్థానిక రాజేంద్రనగర్‌లో యూఎస్ పోలో బ్రాండెడ్ షోరూమ్‌ను సంస్థ సిఈవో అమితాబ్ సూరి శుక్రవారం ప్రారంభించారు. యువత బ్రాండెడ్ వస్త్రాలకు ఎక్కువ మక్కువ చూపుతున్నారని ఇందుకోసం గుంటూరులో తొలిసారిగా ఈ షోరూమ్‌ను ప్రారంభించినట్లు యూఎస్ పోలో అసోసియేషన్ సీఈవో అమితాబ్ సూరి తెలిపారు. షోరూంలో ఏర్పాటు చేసిన దుస్తులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యూఎస్ పోలో అసోసియేషనుకు చెందిన షర్ట్స్, టీషర్ట్స్ జీన్స్ ప్యాంట్స్, కాటన్ ఫ్యాట్స్, ఉన్ని వస్త్రాలు తమ వద్ద అందుబాటులో ఉన్నాయని తెలిపారు. యువత ఎక్కువగా బ్రాండెడ్ దుస్తులకు ప్రాధాన్యత ఇస్తున్న నేపథ్యంలో వారి అభిరుచులకు అనుగుణంగా వివిధరకాల వస్త్రాలు అందుబాటులోఉంచినట్లు తెలిపారు. రంజాన్ పండగను పురస్కరించుకొని ప్రత్యేక ఆఫర్లు అందుబాటులో ఉన్నాయని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. రూ. 12000 షాపింగ్ చేసినవారికి రూ. 6000 విలువచేసే నాయిస్ వాచ్ ఉచితంగా అందజేస్తున్నట్లు తెలియజేశారు.

ప్రపంచానికే ఆదర్శం అంబేద్కర్

జిల్లా కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి

ప్రజాశక్తి-గుంటూరు

దేశంలో ప్రతి పౌరుడు స్వేచ్ఛగా, సమానత్వంతో జీవించేందుకు అమూల్యమైన రాజ్యాంగాన్ని అందించిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ అని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి కొనియాడారు.శుక్రవారం వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధ్వర్యంలో నిర్వహించిన అంబేద్కర్ 132వ జయంతి సభలో కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి, ఎమ్మెల్సీ చంద్రగిరి ఏసురత్నం, జిఎంసి మేయర్ కావటి శివనాగ మనోహర్‌నాయుడు, ఎమ్మెల్యే మద్దాళి గిరిధర్, రాష్ట్ర మానవహక్కుల కమిషన్ సభ్యులు డాక్టర్ గోచిపాత శ్రీనివాసరావు, రాష్ట్ర ఎస్సీ కమిషన్ సభ్యులు కట్టెపోగు బసవరావు, జేసీ రాజకుమారి, అసిస్టెంట్ కలెక్టర్ శివనారాయణ శర్మ, రాష్ట్ర గ్రంధాలయ పరిషత్ చైర్మన్ మందపాటి శేషగిరి రావుతో కలిసి పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ అనాటి సమాజంలో వివక్షతను ఎదుర్కొని, ఉన్నత చదువులు అభ్యసించి, దేశానికి ఎనలేని సేవ చేసిన అంబేద్కర్ ప్రపంచానికే ఆదర్శనీయులన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర విభిన్నప్రతిభావంతులు సహాయక కార్పొరేషన్ చైర్‌పర్సన్ ముంతాజ్ పఠాన్, రాష్ట్ర కుమ్మరి శాలివాహన కార్పొరేషన్ చైర్మన్ మండేపూడి పురుషోత్తం, సాంఘీక సంక్షేమ శాఖ ఉప సంచాలకులు మధుసూదనరావు తదితరులు పాల్గొన్నారు.



అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలేస్తున్న కలెక్టర్, మేయర్ తదితరులు

రాజ్యాంగ నిర్మాతకు ఘన నివాళి



గుంటూరు లో యుటిఎఫ్ ఆధ్వర్యంలో

ప్రజాశక్తి-గుంటూరు

యుటిఎఫ్ ఆధ్వర్యంలో ర్యాలీ : అంబేద్కర్ జయంతి సందర్భంగా యుటిఎఫ్ ఆధ్వర్యంలో స్థానిక బ్రాడీపేటలోని సంఘ కార్యాలయం నుండి, లాడ్జి సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహం వరకూ రాజ్యాంగ పరిరక్షణ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి యం.కళాధర్, ప్రచురణల కమిటీ చైర్మన్ యం.హనుమంతరావు, జిల్లా సహాధ్యక్షులు జి.వెంకటేశ్వర్లు, ఏఎల్ శివపార్వతి, ఎండి.గయాసుదౌలా, సిహెచ్.ఆదినారాయణ, ఎండి.షకీలాబేగం, ఎం.గోవిందు తదితరులు పాల్గొన్నారు.

కన్నా పాఠశాలలో.. : స్థానిక రైలుపేటలోని కన్నా ఇంగ్లీష్ స్కూల్లో అంబేద్కర్ 139వ జయంతి సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలు, క్రీడలు, క్విజ్ తదితర అంశాలలో అంబేద్కర్ జీవితంపై పోటీలు నిర్వహించారు. ముఖ్యఅతిథి, ఎమ్మెల్సీ డొక్కా మాణిక్య వరప్రసాద్, పాఠశాల డైరెక్టర్ కన్నా, ప్రిన్సిపాల్ కె.శ్రీదేవి బహుమతులు అందజేశారు.



సుందరయ్య కాలనీలో..: స్థానిక అడవి తక్కెళ్లపాడు, పుచ్చలపల్లి సుందరయ్య నగర్‌లో అంబేద్కర్ జయంతి సభ నిర్వహించారు. సభలో కెవిపిఎస్ రాష్ట్ర కార్యదర్శి ఆండ్ర మాల్యాద్రి ముఖ్యవక్తగా పాల్గొని ప్రసంగించారు. సభలో కెవిపిఎస్ జిల్లా నాయకులు జి.లూథర్‌పాల్, సిపియం నగర కార్యదర్శివర్గ సభ్యులు బి.ముత్యాలరావు, జిల్లా కమిటీ సభ్యులు బి.లక్ష్మణరావు, కాలనీ అధ్యక్ష, కార్యదర్శులు షేక్.మస్తాన్‌వలి, ఆది నికల్సన్, స్థానిక శాఖ కార్యదర్శి కె.ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో..: స్థానిక చుట్టుగుంటలోని బిసి సంక్షేమ సంఘం యువజన కార్యాలయంలో బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేశన శంకరరావు, రాష్ట్ర యువజన అధ్యక్షులు కుమ్మర క్రాంతికుమార్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు కోలా అశోక్, ముప్పాన వెంకటేశ్వర్లు, కె.వెంకటసుబ్రహ్మణ్యం, తదితరులు పాల్గొన్నారు.

మేడ్ నాయకులు నివాళి...: స్థానిక లాడ్జి సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహానికి మోడల్ అసోసియేషన్ ఆఫ్ దళిత ఎంప్లాయీస్ అధ్యక్షులు మురికిపూడి దేవపాల్, జాతీయ మానవ హక్కుల కమిషన్ సభ్యులు గోచిపాత శ్రీనివాస్, మేడ్ నగర అధ్యక్షులు గుండాల ప్రసాద్, శృంగారపాటి శ్యామ్‌సుందర్, పినపాటి ఆనంద్, అంకాల వెంకటేశ్వరుల పూలమాలలు వేసి నివాళులర్పించారు.

. ఎపిఎన్‌జిఒ హోంలో..: స్థానిక ఎపిఎన్‌జిఒ అసోసియేషన్ కార్యాలయంలో అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి అసోసియేషన్ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో అసోసి యేషన్ అధ్యక్షులు ఘంటసాల శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శి శెట్టిపల్లి సతీష్‌కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షులు షేక్.నాగూర్ షరీఫ్, జిల్లా ఉపాధ్యక్షులు ఎస్.వెంకటరెడ్డి పాల్గొన్నారు.





అంబేద్కర్‌కు నివాళులర్పిస్తున్న జస్టిస్ కె.మన్మథరావు

ప్రజాశక్తి - గుంటూరు లీగల్

గుంటూరు బార్ అసోసియేషన్‌లో అంబేద్కర్ జయంతి నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కె.మన్మథరావు హాజరై అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. సామాజిక పరిస్థితులను ఆకళింపు చేసుకున్న అంబేద్కర్ సమాజంలో ఉన్న అసమానతలను తొలగించేలా రాజ్యాంగాన్ని రాశారని చెప్పారు. న్యాయ రంగంలో ఉన్న మనం అంబేద్కర్ ఆలోచనలను ముందుకు తీసుకెళ్లడానికి మంచి అవకాశం ఉందని అన్నారు. న్యాయం కోసం వచ్చిన వారికి సత్వర న్యాయం అందించాలని కోరారు. అనంతరం జిల్లా ఇన్‌ఛార్జి న్యాయమూర్తి విఎల్ సత్యవతి, ఎస్సీ, ఎస్టీ కోర్టు న్యాయమూర్తి జి.రామ్‌గోపాల్ మాట్లాడారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు కెవికె సురేష్‌కుమార్, ఉపాధ్యక్షులు దాసరి ఉమామహేశ్వరరావు, కార్యదర్శి వంశీకృష్ణ, కోశాధికారి విజయ రాజకుమార్, బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు జి శ్యాంకుమార్, కార్యవర్గ సభ్యులు పారి బాబు పాల్గొన్నారు.



టుబాకో బోర్డులో.. : జిటి రోడ్డులోని టుబాకో బోర్డు ప్రధాన కార్యాలయంలో అంబేద్కర్ జయంతి నిర్వహించారు. కార్యక్రమంలో బోర్డు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ అద్దంకి శ్రీధర్‌బాబు ముఖ్య అతిథిగా పాల్గొని అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బోర్డు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



డిఇఒ కార్యాలయంలో.. : జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో..అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి డిఇఒ పి.శైలజ, ప్రభుత్వ పాఠ్యపుస్తకాల మేనేజర్ వి.వజ్రబాబు, ఉర్దూ డిఐ ఎండి.ఖాసిం, తదితరులు పాల్గొని ప్రసంగించారు. ఎంఇఒ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎంఇఒ అబ్దుల్ ఖుద్దూస్ సిఆర్‌పిలు, ఇతర స్బింది అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.